విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు ఆదివారం 19-10-2025 సంపుటి : 11 సంచిక : 248 పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# స్వచ్ఛతలో ఎపికి గుర్తింపు

**గూగుల్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2లక్షల ఉద్యోగాలు**
**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**



శ్రీకాకుళం,అక్టోబర్ 18: స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సూర్యభగవానుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశామని.. 25 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. సైకిల్ ట్రాక్‌లు నగరంలో ఏర్పాటు చేస్తామని.. సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి .డేటా సెంటర్‌కు అనుబంధంగా పవర్, వాటర్, ఫుడ్ ఇండస్ట్రీలు వస్తాయని తెలిపారు. గూగుల్ రావడం చూసి వైసీపీ వారు జీర్ణించుకోలేక పోతున్నారని.. విమర్శిస్తున్నారని మండిపడ్డారు. 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పెట్టుబడి తేలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో కూర్చుని బ్రాండ్ ఏపీ పేరును సర్వనాశనం చేస్తున్నారని ÷ర్ అయ్యారు. వైసీపీ ఎన్ని విమర్శలు చేస్తుంటే అంతగా వారి అవివేకం, అజ్ఞానం ప్రజలకు తెలుస్తాయన్నారు. అన్ని జిల్లాలకు ఐటీ విస్తరించాలని శ్రీకాకుళం జిల్లాలో కూడా క్లస్టర్‌లు గుర్తించామని చెప్పారు. ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలను అన్ని జిల్లాలకు తీసుకొస్తామన్నారు. నవంబర్‌లో సీఐఐ సమ్మిట్‌లో అనేక ఒప్పందాలు జరగనున్నాయని వెల్లడించారు. పలాసలో కార్గో ఎయిర్‌పోర్ట్ వల్ల ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. అందరికీ న్యాయం చేసి ఎయిర్‌పోర్ట్‌ను ముందుకు తీసుకువెళ్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

**అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు**
**మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్**



న్యూఢిల్లీ,అక్టోబర్18: ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబఠ ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# నిధుల కొరత ఉన్నా నెట్టుకు వస్తున్నాం

**స్వచ్ఛాంధ్రలో ప్రతినెలా ఒక థీమ్‌తో వెళుతున్నాం**
**పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి**



విజయవాడ,అక్టోబర్ 18 నగరంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమ ంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాటా ్లడుతూ..తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనటం జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని 2014లో సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. పీఎం మోదీ ఏ నిబంధనలు అయితే పెట్టారో అవే స్వచ్ఛాంధ్రలో ఉన్నాయని తెలిపారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉంటుందని.. ప్రతి నెల ఒక థీమ్‌తో ముందుకు వెళు ్తన్నామన్నారు. కాలుష్య నివారణ , సోలార్, గ్రీన్ ఎనర్జీ, సూర్య ఘర్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. సూర్య ఘర్‌లో ప్రతి ఒక్కరికి సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్థాయిలో సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. డ్రైనేజ్ వాటర్‌ను కాల్వలోకి మళ్ళించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2014, 2019 లో అనేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని.. కానీ 2019, 2024 మధ్య స్వచ్ఛాంధ్రను పక్కన పెట్టారని మండిపడ్డారు. మళ్ళీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి స్వచ్ఛాంధ్రను పట్టాలు ఎక్కించడం జరిగిందన్నారు. మున్సిపలిటీలో లైట్స్, రోడ్డుపై దృష్టిపెట్టామని చెప్పారు. నిధుల కొరత ఉన్న మాట వాస్తవమని.. గత ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పులు ఉన్నందున కొంత ఇబ్బంది ఉందన్నారు.

# అసహ్యించుకునేలా వైకాపా అసత్య ప్రచారాలు

**ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వేల కోట్ల దోపిడీ**
**కల్తీ మద్యంపై వైకాపా మాట్లాడడం సిగ్గుచేటు**
**చంద్రబాబు పాలనతో అభివృద్ధిలో దూకుడు**
**మీడియా సమావేశంలో మంత్రి పార్థసారథి**



విజయవాడ,అక్టోబర్18: ప్రజలు అసహ్యించుకునేలా వైకాపా అసత్యాలు చెబుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. ప్రపంచమంతా ఏపీ దిశగా చూస్తుంటే.. వైకాపా మాత్రం అసత్యాలు మాట్లాడుతోందని విమర్శించారు. నకిలీ మద్యంపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ విషయంలో ఎవర్నీ వదిలిపెట్టేదిలేదన్నారు. గత ప్రభుత్వ నేతలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రూ.వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు సమర్థపాలన చూసి ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేలా వైకాపా నేతలు ప్రవర్తిస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారు. కల్తీ మద్యంపై వైకాపా నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. వైకాపా హయాంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. నకిలీ మద్యాన్ని మా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తోంది. సిట్ రిపోర్టుకు అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయని పార్థసారథి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిస్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హోలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారన్న ÷ర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్‌లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం

# అమీన్ పీర్ దర్గా ఉత్సవాలు..
# సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

కడప, అక్టోబర్ 18: అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు హాజరుకావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ముఖ్యమంత్రిని కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ హరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందజేశారు. వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ ఈ ఉర్సు మహోత్సవాలు జరుగుతున్నాయని.. ఈ ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు.హజ్రత్ కేఎస్ఎస్ హరిఫుల్లా హుస్సేనీతో సీఎం చంద్రబాబు కాసేపు ముచ్చటించారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవానికి సహకారం అందించాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.



# జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా
# పునరుద్ధరణపై సరైన సమయంలో నిర్ణయం


పాట్నా: జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతైన లద్దాఖ్ (ఒజీటజీనిష్ఠ) విషయంలోనూ ప్రజలు లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారంనాడు జరిగిన మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు.'1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్ముకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమ వెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు.జమ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్నాయని అమిత్‌షా చెప్పారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొచ్చని అన్నారు. కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమయంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు.




# నేటినుంచి ఆస్ట్రేలియ పర్యటనకు లోకేశ్

**సిఐఐ సదస్సుకు పెద్దెత్తున ప్రచారం**

అమరావతి,అక్టోబర్ 18: ఏపీ విద్యా,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేటినుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు. సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. కాగా.. ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు.



# సంపాదకీయం

ఆదివారం 19-10-2025

## కాంగ్రెస్ ముసుగు తొలగుతోంది.!

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. త్వరలోనే అంటే డిసెబర్‌లో రెండేళ్ల వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వంలో,పార్టీలో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ అసలురంగు మెల్లగా బయలకు వస్తోంది. అధికారంలో ఉంటే అవినీతి అన్నది దానిచుట్టూ పెనవేసు కుంటుంది. మంత్రుల అవినీతిపై ఊరూవాడా గుసగుసలు ఎక్కువయ్యాయి. బిఆర్‌ఎస్ అవినీతి గురించి తిట్టిపోస్తున్నా... రెండేళ్ల కాలంలో ఒక్కటీ రుజువు చేయలేదు. ఒక్కరిపైనా చర్య తీసుకోలేదు. ప్రచారం కోసం మాత్రం అవినీతిని వాడుకుంటున్నారు. ఇకపోతే సిఎం రేవంత్ రెడ్డి కూడా తనమానాన తన పనులు చేసుకుంటూ పోతున్నట్లుగా ఉంది. ఇటీవల మంత్రుల మధ్య కులపంచాయితీ మొదలయ్యింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ కుమార్ మధ్య పంచాయితీ సద్దుమణిగిందని అనిపించాంరు. అడ్లూరి, వివేక మధ్యన కూడా గొడవలు ఉన్నాయి. మంత్రుల్లో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఇకపోతే బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తరవాత జివో ఇవ్వడం, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసుల వేయడం ద్వారా కాంగ్రెస్ అపరిపక్వ విధానాలు తేటతెల్లం అయ్యాయి. ఓ రకంగా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తూ ముందుకు సాగివుంటే ఇంత పంచాయితీ వచ్చేది కాదు. ఈ విషయంలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారు. దీనిపై ఎంతధనం వెచ్చించారో ప్రజలకు చెప్పాలి. హైకోర్టు, సుప్రీంకోర్టు, లాయర్లు, మంత్రుల ఢిల్లీ పర్యటనల ఖర్చులు తెలియచేసి నిజాయితీ చూపాలి. ఇకపోతే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అనర్హులకు కేటాయించారంటూ పలు జిల్లాల్లో ప్రజలు రోడ్డెక్కి నిలదీస్తున్నారు. కిలో రూపాయికి సన్న బియ్యం దాదాపు అందరికీ ముడుతున్నాయి. అందువల్ల పంచాయితీ రావడం లేదు. దుబారాను ఎలాగూ పట్టించుకోరన్నది తేలింది. ఇకపోతే మంత్రులపై వస్తున్న అవినీతిపైనా చర్చించాలి. కానీ చెప్పడం లేదు. ఇచ్చిన హామీలంటూ అనేకం అమలు చేయలేదు. కనీసం గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్న బాధ్యతను కూడా ప్రభుత్వం ప్రదర్శించడం లేదు. వర్షాలకు రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ఎక్కడా తట్టెడు మన్ను పోయడం లేదు. ఉద్యోగుల్లో అవినీతి పెరిగింది. డబ్బులు లేనిదే ఫైలు కదలడం లేదు. ఎసిబి నామమాత్రపు దాడులను ఉద్యోగులు లెక్కచేయడం లేదు. ఇక కొత్తగా కొండా సురేఖ వ్యవహారం ఇప్పుడు నడుస్తోంది.ఆమె అవినీతిలో కూరుకుపోతున్న వైనం బాహాటంగా వినవస్తోంది. ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తున్నది. దీనికితోడు సిఎం, మంత్రులు తనపై కక్షకట్టారని కొండా దంపతులు, కుటుంబం కూడా ఆరోపిస్తోంది.తాజాగా కేబినేట్‌కు దుమ్మా కొట్టారు. మొన్నటికి మొన్న మేడారం సమీక్షకు కూడా దూరంగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి బుధవారం పరామర్శ పేరుతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులందరూ హాజరైనా మంత్రి కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనుల్లో ఆమె ప్రమేయం లేకుండా ఇన్‌చార్జి మంత్రి పేరుతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నీ తానై వ్యవహరిస్తుండటం మంత్రి సురేఖకు ఆగ్రహం తెప్పించిందని అంటున్నారు. దీనికి తోడు మేడారం టెండర్ల లీకు వ్యవహారంలో సురేఖ ఓఎస్డీ సుమంత్ పాత్ర ఉన్నదనే అనుమానంతో ప్రభుత్వం ఆయనను ఆ పోస్టు నుంచి తొలగించింది. సుమంత్ కొండా సురేఖ నివాసంలోనే ఉన్నారన్న సమాచారంతో బుధవారం రాత్రి టాన్క్‌ఫోర్స్ పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లారు. ఈ పరిణామాలన్నింటి వెనుక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారని కొండా సురేఖ కుమార్తె సుస్మితాపటేల్ ఆరోపించారు. ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై సురేఖ చేసిన వ్యాఖ్యల నుంచి ఆమె ఓఎస్డీ తొలగింపు వరకు చోటుచేసుకుంటున్న పరిణామాలు సంచలనంగా మారాయి. అయితే, ప్రతి ఘటనను తనకు అనుకూలంగా మలచుకున్న కొండా సురేఖ ఈసారి మాత్రం తమను 'రెడ్డి' సామాజికవర్గం టార్గెట్ చేసిందని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి ముసలం పుట్టిందా అన్ని చర్చ సాగుతోంది. ఇన్నాళ్లూ గుట్టుగా సాగిన అవినీతి బయట ప్రజల్లో చర్చకు దారితీస్తోంది. మంత్రుల మధ్య వివాదాలు, కొండా సురేఖ వర్సెస్ పొంగులేటి, మేడారం టెండర్లు.. ఇలా కొన్నిరోజులుగా బయటికి వచ్చినవన్నీ కొన్ని మాత్రమే. కానీ, తెరవెనక అవినీతి అనకొండలు ఉన్నట్టు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ వ్యవహారంతో బయట పడింది. మేడారం టెండర్ల నేపథ్యంలో మంత్రుల మధ్య విభేధాలు బయటపడినట్టు కనిపిస్తున్నా..ఈ వ్యవహారం కొండా సురేఖ చుట్టే తిరిగిందని ప్రచారం జరుగుతున్నది. సూర్యాపేట జిల్లాలోని సున్నపురాయి గనులను నిబంధనలకు విరుద్ధంగా రెండు సిమెంటు కంపెనీలకు కట్టబెట్టడంతో వచ్చిన ముడుపుల వ్యవహారమని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇకపోతే దక్కన్ సిమెంట్ కంపెనీపై అక్రమ మైనింగ్ వ్యవహారంలో భారీ జరిమానా పడినట్టు సమాచారం. మైనింగ్‌లో గనులతో పాటు అటవీ శాఖకు కూడా సంబంధం ఉంటుంది. మంత్రి కొండాకు ఉప్పందడంతో ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలుస్తున్నది. ఈక్రమంలోనే సుమంత్ రంగంలోకి దిగి కంపెనీతో డీల్‌కు ప్రయత్నించాడనే ఆరోపణలున్నాయి.

## అమెరికాకు భారీగా తగ్గిన ఎగుమతులు

హైదరాబాద్, అక్టోబరు 18, (ఒకప్పుడు అమెరికా ప్రయాణం అంటే ఎంతో ఇష్టపడిన వారు.. ఇప్పుడు భయపడి పోతున్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న సుంకాల భయంతో అక్కడికి వెళ్లి ఎందుకు చాలామంది నిరాసక్త వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే భారత్ నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై 50% టాక్స్ విధించినట్లు పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ టాక్స్ బాధ ఎందుకు అని.. కొందరు ఎగుమతులు చేయడం లేదు. ఇందులో భాగంగా గత ఏడాది కంటే ఇప్పుడు ఎగుమతుల శాతం భారీగా పడిపోయింది. భారత్ నుంచి అమెరికాకు ఆభరణాలు, ఔషధ ఉత్పత్తులు, టెక్స్టైల్ అండ్ గార్మెంట్లు, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, వ్యవసాయ ఆహార ఉత్పత్తులు వంటివి ఎగుమతి అవుతూ ఉంటాయి. అయితే గత ఏడాది కంటే ఇప్పుడు ఎంతవరకు తగ్గింది? అనేది తెలుసుకుందాం..2024 సంవత్సరంలో భారత్, అమెరికాల మధ్య 79.44 మిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగినట్లు సమాచారం. అయితే గత ఏడాది కంటే ఇప్పుడు అమెరికాకు ఎగుమతుల శాతం తగ్గినట్లు తెలుస్తోంది. 2024 ఆగస్టు నెలలో భారత్ నుంచి అమెరికాకు 6.86 మిలియన్ డాలర్లు ఉండగా.. 2025 ఆగస్టు నెలలో 6.86 డాలర్లు కొనసాగింది. అయితే ఎగుమతుల శాతం గత ఏడాది కంటే ఇప్పుడు 7.15 శాతం పెరిగింది. 2024 సెప్టెంబర్ నెలలో భారత్ నుంచి అమెరికాకు 5.46 బిలియన్ డాలర్లు ఉండగా.. 5.46 బిలియన్ డాలర్గా నమోదయింది. అయితే గత ఏడాది సెప్టెంబర్ తో పోలిస్తే ఈ ఏడాది సెప్టెంబర్ 11.7 శాతం ఎగుమతులు తగ్గాయి. ఆగస్టు 27 నుంచి డోనాల్డ్ ట్రంప్ ఎగుమతులపై 50 శాతం సుఖాలు విధించిన నేపథ్యంలో ఎగుమతుల శాతం తగ్గిపోయింది.భారత్ నుంచి అమెరికాకు అనేక రకాల వస్తువులు ఎగుమతులు అవుతూ ఉంటాయి. భారత ఔషధ కంపెనీలో సుమారు 40 శాతం వరకు అమెరికాకే వెళ్తాయి. అమెరికా రిటైల్ మార్కెట్లో భారత టెక్స్టైల్ కు స్థిరమైన డిమాండ్ ఉంది. అందుకే ఇక్కడ ఉత్పత్తి అయిన రెడీమేడ్ వస్త్రాలు, కాటన్, సిల్కు ఉత్పత్తులు ఎక్కువగా అమెరికాకు వెళ్తుంటాయి. అలాగే భారతదేశానికి చెందిన ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో వంటి సంస్థలు అమెరికా కంపెనీలకు భారీగా సేవలు అందిస్తూ ఉంటాయి. సాఫ్ట్వేర్ తో పాటు ఐటీ కన్సల్టింగ్ సేవలను కూడా అమెరికా వినియోగించుకుంటుంది. ఇక భారత్లో ఉత్పత్తి అయిన ఆటోమొబైల్ భాగాలు, యంత్రాలు, విద్యుత్ పరికరాలు అమెరికాకు ఎక్స్పోర్ట్ అవుతూ ఉంటాయి.భారత్ వ్యవసాయ ఆధారిత దేశం అని తెలిసిన విషయమే. దీంతో ఇక్కడ ఉత్పత్తి అయిన వ్యవసాయ ఆధారిత వస్తువులు అమెరికాకు ఎక్కువగా వెళుతుంటాయి. వీటిలో బాస్మతి బియ్యం, మసాలాలు, మిరియాలు, టీ కాఫీ వంటి వాటితోపాటు సముద్రపు చేపలు, ఫ్రాన్స్ ఎక్కువగా ఎక్స్పోర్ట్ అవుతూ ఉంటాయి.

## నవీన్ యాదవ్ విజయం ఖాయం

హైదరాబాద్,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 50 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని పీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ విజయానికి రేపటినుండి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించనున్నట్టు ఆయన ప్రకటించారు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద శాతం అమలు చేసి తీరుతామని ఆయన అన్నారు నియోజవర్గానికి చెందిన పార్టీ యువ నాయకుడు శివ చౌదరి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రాత్రి కేపీహెచ్బీ కాలనీ ఫోర్త్ ఫేస్ లో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఇన్చార్జి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై శివ చౌదరికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవస్థలను ధ్వంసం చేసి అభివృద్ధి అన్నది లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు వీరందరికీ రమేష్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ రిజర్వేషన్ కు తాము కట్టుబడి ఉన్నామన్నారు బీసీ బంధుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

## ఏడాది నుంచి జీతాల కోసం ఎదురు చూపులు

ఖమ్మం, అక్టోబరు 18, దాదాపు ఏడాది నుంచి ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోయినా గెస్ట్ లెక్చరర్లు అవేమి పట్టించుకోకుండా పాఠాలు చెబుతున్నారు. నేడు కాకపోతే, రేపైనా జీతం అందిస్తుందన్న ఉద్దేశంతో తమ బాధ్యతలను విస్మరించలేదు. తమను గెస్ట్ లెక్చరర్లుగా గుర్తించింది కాబట్టి జీతాలు విడుదల చేసే సమయంలో అన్యాయం చేయదని భావించారు. ఇప్పుడు అదే వారి కొంపముంచింది.జిల్లాలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల జాబితాలో కొంతమంది పేర్లు లేకపోవడంతో అవాక్కవటం వారి వంతయింది. ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందా? లేక ప్రభుత్వం కొంతమంది గెస్ట్ లెక్చరర్లకు మాత్రమే అనుమతినిచ్చిందా? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత జిల్లా అధికారులు మాత్రం జీతాలు రాని గెస్ట్ లెక్చరర్లకు అన్యాయం జరగనివ్వబోమని, అందరికీ న్యాయం చేస్తామని చెబుతోంది. జిల్లావ్యాప్తంగా ఆయా జూనియర్ కళాశాలలో దాదాపు 34 మంది గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. సంబంధిత శాఖ విడుదల చేసిన జీతాల జాబితాలో వీరందరి పేర్లు లేకపోవడం గమనార్హం! ఇలా ఎందుకు జరిగిందనే విషయం పై భిన్న రకమైన వాదనలు వినిపిస్తున్నాయి. జాబితా రూపొందించే క్రమంలో సీనియర్ గెస్ట్ లెక్చరర్లను తొలి జాబితాలో, జూనియర్ గెస్ట్ లెక్చరర్లను మలి జాబితాలో చేర్చిందని తెలుస్తోంది. అందుకే మొదట విడుదలైన జీతం జాబితాలో అందరి పేర్లు లేవని సంబంధిత అధికారులు చెబుతున్నట్లు సమాచారం.అధికారులు చెబుతున్న ప్రకారం జీతాలు అందుకున్న జాబితాలో సీనియర్ల పేర్లు ఉండాలి. కానీ జాబితా చూస్తే ఏడెనిమిది ఏళ్ల నుంచి బోధన చేస్తున్న వారి పేర్లు సైతం లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇక కొత్తగా మొదలైన జూనియర్ కళాశాలలో బోధనకు నియమితులైన గెస్ట్ లెక్చరర్ల పేర్లను కూడా మలి జాబితాలో చేర్చామని, అందుకే ప్రస్తుత జాబితాలో వీరి పేర్లు లేవని చెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన చూసుకున్నా, కొత్తగా ఏర్పడిన కళాశాలలో సైతం ఒకరి పేరు ఉండి మరొకరి పేరు లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. మొత్తానికి అధికారుల నిర్లక్ష్యం వల్ల గెస్ట్ లెక్చరర్లు జీతాలు అందుకోకుండా నానా ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది వరకు 1654 మంది గెస్ట్ లెక్చరర్లు పని చేసేవారు. ఆ తర్వాత ప్రభుత్వం 1256 జూనియర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసింది. భర్తీ చేయగా మిగిలిన పోస్టులకు మాత్రమే గెస్ట్ లెక్చరర్లకు అనుమతిస్తామని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా 398 మంది గెస్ట్ లెక్చరర్లు మాత్రమే ఈ ఏడాది మళ్లీ రెన్యువల్ చేసుకునేందుకు అవకాశం దక్కించుకున్నారు. అయితే ప్రభుత్వం భర్తీ చేసిన పోస్టుల్లో కొన్ని సెకండ్ వేకెన్సీ, క్లియర్ వేకెన్సీల్లో సర్దుబాటు అవటంతో రాష్ట్రవ్యాప్తంగా మరో 185 పోస్టులు పోస్టులకు ఖాళీ ఏర్పడింది. ఇక దీనికి తోడు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడిన కొత్త కళాశాలకు కూడా లెక్చరర్ల అవసరం ఏర్పడింది. దీంతో ఆయా కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్ల ద్వారానే బోధన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా బోధన చేయాలంటే మరో వెయ్యి గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అవకాశం ఇవ్వాలని సంబంధిత శాఖ కమిషనర్ ప్రభుత్వానికి తెలియజేశారు.అందుకు అంగీకరించని ప్రభుత్వం 398 మంది తోడు మరో 494 మంది గెస్ట్ లెక్చరర్లకు మాత్రమే అనుమతిని ఇచ్చింది. ఇందుకు ఇంటర్మీడియట్ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు అంగీకారం తెలిపారు. జిల్లాలో ఉన్న గెస్ట్ లెక్చరర్లను 398 మందికి సంబంధించిన జాబితాలో, అలాగే 494 మందికి సంబంధించిన జాబితాలో చేరుస్తూ తమకు పంపించాలని సంబంధిత శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులను ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా జిల్లా అధికారులు జాబితా పంపించారు. అంతకుముందు జిల్లాలో పనిచేసిన 70 మందికి గాను 34 మంది గెస్ట్ లెక్చరర్లు మాత్రమే అవకాశం దక్కించుకున్నారు. వీరే పాత, కొత్త కళాశాలల్లో సర్దుబాటు అయ్యారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో జాబితాను పంపే క్రమంలో సంబంధిత శాఖ జిల్లా అధికారులు ఎవరిని ఏ జాబితాలో చేర్చిందో తేలటం లేదు. దీనివల్ల పాత కళాశాలలో పనిచేసే వారు, కొత్త కళాశాలలో పనిచేసే వారు, జూనియర్లు, సీనియర్లు అనే తేడా లేకుండా జీతాలు అందుకునే వారి జాబితా గందరగోళంగా తయారయింది. దీంతో కొంతమంది జీతాలు అందుకోకుండా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ జిల్లా అధికారిని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం సాధారణంగా రెండు మూడు నెలలకు ఓసారి జీతాలను అందిస్తుంది. అలాగే గెస్ట్ లెక్చరర్లకు కూడా అందిస్తూ ఉండి ఉంటే, ప్రస్తుతం విడుదల చేసిన జీతం జాబితాలో తమ పేరు లేకపోయినా వీరంతా పెద్దగా అసహనానికి గురి అయ్యేవారు కాదు. గెస్ట్ లెక్చరర్లు దాదాపు పది నెలలుగా జీతాలు అందుకోవటం లేదు. వీరంతా జీతం ఎపుడు వస్తుందా? తమ ఇబ్బందులు, అప్పులు ఎపుడు తీరుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇలాంటి సమయంలో అసలు జాబితాలో తమ పేరే లేదని తెలిసి తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. కొంతమందికి ఇచ్చి తమకు ఎందుకు ఇవ్వటం లేదని, అసలు జాబితాను తప్పులతడకగా ఎందుకు రూపొందించారని? ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం అవకాశం కోల్పోయిన లెక్చరర్ల కోసం మరో జాబితాను తయారు చేస్తామని, తమ శాఖ కమిషనర్ కు వెంటనే పంపిస్తామని సంబంధిత జిల్లా అధికారులు చెబుతున్నారు.గతంలో పంపించిన జాబితాలోని వారికే ఇంకా జీతాలు అందలేదని, ఇక ఇప్పుడు తమ పేర్లను జత చేసి, జాబితాను రాష్ట్రస్థాయి అధికారులకు పంపిస్తే వారి నుంచి ఆమోదం లభించేది ఎన్నడో, తమకు జీతాలు అందేది ఎపుడోనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గెస్ట్ లెక్చరర్ల జీవితానికి ఉద్యోగ భద్రత ఉండదని, దీనికి తోడు అధికారులు, ప్రభుత్వ తీరు వల్ల తాము జీతానికి కూడా నోచుకుని పరిస్థితి ఏర్పడిందని వీరంతా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరైన చర్యలు తీసుకొని తమ పేర్లను జాబితాలో చేర్చాలని, తమకు జీతాలు సక్రమంగా అందించాలని పేర్లు గల్లంతయిన గెస్ట్ లెక్చరర్లు కోరుతున్నారుహిస్టరీ లెక్చరర్ గా నాకు దాదాపు 9 ఏళ్ల అనుభవం ఉంది. ప్రస్తుతం కూసుమంచి జూనియర్ కళాశాలలో బోధన చేస్తున్నాను. నేను పనిచేసిన ప్రతిచోట పూర్తి నిబద్ధతను చూపిస్తూ 100% ఫలితాలను రాబడుతున్నాను. జీతం లేని వేసవి రెండు నెలలు కూడా కళాశాల తరఫున ప్రచారం చేస్తూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు దోహద పడుతున్నాను. ఇక తొమ్మిది నెలల నుంచి జీతం కూడా అందుకోవటం లేదు. ప్రస్తుతం జీతం అందుకునే జాబితాలో నా పేరు లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వం మాలాంటి వారికి న్యాయం జరిగేలా చూసి వెంటనే జీతాలు అందించాలి. విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే ముందు సంబంధిత అధికారుల ఆమోదంతోనే బోధన చేసేందుకు రెన్యువల్ చేయించుకున్నాను. ఇప్పుడు జాబితాలో మా పేరు లేదంటే తప్పు ఎక్కడ జరిగిందోననే అనుమానాల వ్యక్తం అవుతున్నాయి. ఖాళీగా ఉండి నిరుద్యోగులుగా అనిపించుకోవడం కంటే, ఇలా ఉద్యోగం చేసుకుంటూ మా కాళ్ళ మీద మేము నిలబడుతున్నామని భావనలో ఉన్నాం. సంబంధిత శాఖ విడుదల చేసిన జాబితాలో మా పేరు లేకుండా ఉండటం చూస్తే మేము ఉద్యోగులమో, నిరుద్యోగులమో అర్థంకాని పరిస్థితి. మా లాంటివారికి అన్యాయం చేయడం ప్రభుత్వానికి తగదు.

## ఈ సీజన్ లో రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి

హైదరాబాద్,వర్షాకాల సీజన్ లో తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి సాధించినట్టుసీఎం రేవంత్ రెడ్డి అన్నారు వర్షాకాల సీజన్‌లో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 1 కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించనున్నట్టు అంచనా వేసిన నేపథ్యంలో, ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాల్లో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.రాష్ట్రంలో దిగుబడి సాధించిన ధాన్యంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌర సరఫరాల విభాగం అంచనా. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అంగీకరించింది. మరో 15 లేదా 20 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని మంత్రిమండలి తీర్మానించింది.ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీ చర్యలు తీసుకోవడమే కాకుండా, ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది.రాష్ట్రంలో కొత్తగా మూడు 3 వ్యవసాయ కళాశాలలు, హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లో ఏర్పాటుకు ఆమోదం.ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన -ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించాలని, సంబంధిత ఏర్పాట్ల కోసం కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది.ఇద్దరు పిల్లలకు మించి సంతానం కలిగిన వారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనపై చర్చించిన మంత్రిమండలి, గరిష్ఠ నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయం వ్యక్తం కావడంతో ఆ నిబంధనను ఎత్తివేసేందుకు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో ఏన్కూర్ మార్కెట్ యార్డ్‌కు 10 ఎకరాలు కేటాయించింది.నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయానికి ఇప్పుడున్న చోటనే అదనంగా 7 ఎకరాల భూమిని కేటాయిస్తూ తీర్మానం. ఈ యూనివర్సిటీ అడ్మిషన్లలో తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతం పెంచాలని కోరింది.హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి మెట్రో 2ఏ, 2బి విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను పీపీపీ మోడ్‌లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించింది.అందుకు సాధ్యాసాధ్యాలు, అందులో ముడిపడి ఉన్న అంశాలన్నింటినీ లోతుగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు. అధికారుల కమిటీ అందించే నివేదికను మంత్రివర్గ ఉప సంఘం సమగ్రంగా అధ్యయం చేస్తుంది.రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ఆమోదం.ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించి రక్షణ శాఖ భూములకు ప్రత్యామ్నాయంగా ఆ శాఖకు 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ తీర్మానం.కృష్ణా-వికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హెక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకారం.మన్ననూర్ -శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని నిర్ణయం.మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి,మీడియా సమావేశంలో వివరించారు.

## రోడ్లపైనే మొక్కజొన్న

వరంగల్, అక్టోబరు 18, (న్యూస్ పల్స్) రోడ్లపై మొక్కజొన్న పంటలు ఏంటి అనుకుంటున్నారా... నిజమే పంట పొలాల్లో పండించిన మొక్కజొన్న పంట రోడ్లపై కి ఎక్కుతుంది. మహమ్మదాబాద్ మండల పరిధిలో ఎన్ హెచ్ 167 రోడ్డు పక్కనే ఉన్న సర్వీస్ రోడ్లపై కొందరు రైతులు పండించిన మొక్కజొన్న పంట రోడ్లపై ఆరబెడుతున్నారు. ఇక్కడ వర కు బాగానే ఉన్నప్పటికీ రాత్రి సమయంలో న లుపు రంగు గల టార్పలిన్ కవర్లను మొక్కజొన్నపై కప్పి పెడుతున్నారు.రాత్రి స మయం కావడంతో కొంతమంది వాహనచోదకులు బ్లాక్ కవర్ కనిపించకపోవడంతో మొక్కజొన్న కుప్పలు కు తగిలి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటువంటి ఘటనలు మండల పరిధిలో ఇప్పటికే చోటుచేసుకుని ఆసుపత్రి పాలు అయ్యింద్రు. ఆరబెట్టెందుకు సర్వీస్ రేట్లను ఉపయోగించుకుంటున్న కొం తమంది రైతులు వారు వాహన చోదకులకు ఎంత మేరకు ఇబ్బందులు పెడుతున్నారో వారికి తెలియకుండానే ప్రమాదాలకు కారణమవుతున్నారు. వేగంగా వాహనాలు... అ సలే ఎన్ హెచ్ 167 రాత్రి సమయంలో వాహనాలు కొంత వేగం గానే ఉంటాయి.ఈ తరుణంలో కొంత మేరకు పక్కకు జరిగిన ప లు ప్రాంతాలలో పక్కనే ఉన్న మొక్కజొన్న కుప్పలకు తలి తీవ్ర ప్రమాదాలు చోటు చే సుకుంటున్నాయి. వాహన చోదకులు మొరపెట్టుకుంటున్నప్పటికీ ఎవరికి చెప్పాలి ఎవ రు తీస్తారులే అనుకుంటూ లోలోపలనే మ దిన పడుతుంద్రు. మహబూబ్ నగర్ నుంచి తాండూర్, కోస్గి, చించోలి ముంబై తో పాటు పలు ప్రాంతాలకు ఈ రోడ్డు మీదుగా వాహనాలు వెళుతుంటాయి. ఎలాగైనా రైతులకు రోడ్లపై మొక్కజొన్నలు ఉంచకుండా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి అవసరమైన చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు చెబుతున్న మాట. ఎట్టి పరిస్థితుల్లో వాహన చోదకులకు ఇబ్బందులు కలిగించేలా రోడ్లపై మొక్కజొన్న నే కాదు మరి ఇతర పంటలను కూడా ఆరబెట్టకూడదు. ఈ విషయం ప్రతి ఒక్కరికి తె లుసు. నిబంధనలు పాటించకుండా వా హన చోదకులకు ఇబ్బందుల గురిచేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# కొండాను కాపాడిన బీసీ నినాదం

వరంగల్, హైదరాబాద్, అక్టోబరు 18, తెలంగాణ దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో ఇరుక్కోవడం, తర్వాతా ఆ వివాదం సద్దుమణగడం కొంతకాలం నుంచి రివాజుగా మారింది. అయితే, మాజీ ఓఎస్టీ సుమంత్ వ్యవహారం ఆమె పదవీ గండం వరకు దారి తీసింది. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి వదవి నుండి సురేఖ ను తప్పించాలన్న గట్టి పట్టుదలతో ఉన్నారన్న వార్తలు వచ్చాయి. ఇదే పరిస్థితుల్లో కొండా సురేఖ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ పిలిచి మాట్లాడడం జరిగింది. మాజీ ఓఎస్డీ సుమంత్ దక్కన్ సిమెంట్ ప్రతినిధులను గన్ పెట్టి బెదిరించారన్న ఆరోపణలు వచ్చాయి. ఇదే క్రమంలో సుమంత్ ను విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకునేందుకు టాస్క్ ఫోర్స్ పోలీసులు కొండా సురేఖ నివాసానికి రావడం, అక్కడ సురేఖ కుమార్తె సుష్మిత వారిని అడ్డగించడం జరిగింది. ఈ సందర్భంలో సుష్మిత సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు చర్చాంశనీయంగా మారాయి. గతంలోను సినీ ప్రముఖుడిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, మంత్రులతోను, వరంగల్ జిల్లా నేతలతోను ఉన్న విబేధాలు కారణంగా ఆమెను పదవి నుండి తొలగిస్తారన్న ప్రచారం బాగా సాగింది. ఏకంగా తనపైన, తన కుటుంబ సభ్యులపైన క్యాబినెట్ మంత్రిగా ఉండి కొండా సురేఖ, ఆమెతో పాటు సుష్మిత ఎలా వాఖ్యలు చేస్తారని సీఎం ఇతర మంత్రుల వద్ద వాపోయినట్లు సమాచారం. ఏ చర్య తీసుకోకుండా ఉంటే అది తన సమర్థత పైన, తన విశ్వసనీయతపైన అది ప్రభావం చూపిస్తుందని హై కమాండ్ తో కూడా వాదించినట్లు తెలిసింది. హైకమాండ్ సైతం పలు మార్లు వివాదాల్లో కొండా సురేఖ పేరు వినపడటం తమకు తలనొప్పిగా ఉందన్న అభిప్రాయంలో ఉన్నట్లు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. కొండా సురేఖ ఇంటి వద్ద భద్రత తగ్గించడం, ఆమె శాఖ ఫైళ్లన్నింటిని సీఎం తెప్పించారన్న వార్తలు వచ్చాయి. ఇక వేటు మంత్రి పదవి నుండి కొండా సురేఖ ను తొలగించడం ఖాయమన్న వార్తలు వచ్చాయి. అయితే ఆ తర్వాత సీన్ మారిపోయింది. కొండా వివాదం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహరాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ ల వద్దకు చేరింది. క్యాబిటెన్ మీటింగ్ ఉన్నప్పటికీ కొండా సురేఖను పార్టీ అధిష్టానం పిలిచి ఈ వివాదంపై చర్చించింది. ఈ వివాదాన్ని తాను హైకమాండ్ కే వదిలేస్తున్నానని, వారే దీన్ని పరిష్కరిస్తామని హమీ ఇచ్చినట్లు ఆ సమావేశం ముగిసాక మీడియా ముందు తెలిపింది. వేటు తప్పదన్న తరుణంలో కొండా సురేఖను రెండు కారణాలు కాపాడాయని తెలుస్తోంది. హిందుత్వ ఎజెండాతో బీ?జేపీ దేశంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకుంటుంటే, దానికి విరుగుడుగా కాంగ్రెస్ పార్టీ బీసీ నినాదం ఎత్తుకుంది. అందుకు తొలి ప్రయోగ శాల తెలంగాణ రాష్ట్రం అయింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు చేపట్టింది. కోర్టుల్లో ఇది నానుతున్నా ప్రజల్లోకి మాత్రం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పెద్ద ఎత్తును ఆ పార్టీ తీసుకెళ్తోంది. రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఈ బీసీ మంత్రం తమ పార్టీని కేంద్రంలోను, అధికారంలోను తీసుకువస్తుందన్న ఆశతో హస్తం నేతలు ఉన్నారు. ఈ క్రమంలో క్యాబినెట్ లో బీసీ మహిళా మంత్రి అయిన కొండా సురేఖను తొలగిస్తే పార్టీకి చెడ్డ పేరు వస్తుదన్న ఆలోచనతో రేవంత్ రెడ్డి పట్టుబట్టినా అధిష్టానం మాత్రం నో చెప్పినట్లు సమాచారం. బీసీ నినాదంతో కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా చర్చ లేవనెత్తుతుంటే క్యాబినెట్ లో ఉన్న బీసీ మహిళా మంత్రిని తొలగిస్తే అది మరింత వివాదం అవుతుందన్న ఆలోచనలో హైకమాండ్ పెద్దలు ఉన్నట్లు అర్థం అవుతుంది. కొండా సురేఖను తొలగిస్తే రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గం బీసీలే. ఈ తొలగింపు వ్యవహారం వారికి పార్టీపై నెగిటెవ్ సంకేతాలు పంపుతుందన్న నిర్ణయానికి కాంగ్రెస్ పెద్దలు వచ్చినట్లు సమాచారం. కొండా సురేఖను పదవి నుండి తొలగిస్తే బీసీలపై ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అన్న విమర్శను బీసీ సంఘాల నుండి అటు ప్రతిపక్షాల నుండి ఎదుర్కోకక తప్పని పరిస్థితి వస్తుందన్న భయంతోనే కాంగ్రెస్ హైకమాండ్ రేవంత్ రెడ్డి పట్టుబట్టినా వద్దని వారించినట్లు సమాచారం. మరో వైపుఈ వివాదాన్ని ఇప్పటికే కొండా సురేఖ వర్గీయులు బీసీ వర్సెస్ రెడ్ల మధ్య పోరుగా అభివర్ణించడాన్ని కూడా అధిష్టానం దృష్టికి వచ్చి కొండా సురేఖపై ఎలాంటి చర్యకు పచ్చజెండా ఊపలేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. దాంతో పాటు మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రతీ చోట మాట్లాడుతోంది.

అలాంటిది క్యాబినెట్ నుండి మహిళను తప్పించడం కూడా మహిళలకు తప్పుడు సంకేతాలు పంపుతుందన్న ఆలోచన పార్టీ పెద్దలు చేసినట్లు హస్తం ముఖ్య నేతలు చెబుతున్నారు. ఇన్ని మైనస్ పాయింట్లు ఉండటంతో ఈ వివాదానికి ప్రస్తుతం ఫుల్ స్టాప్ పెట్టాలని పార్టీ హైకమాండ్ సీఎం రేవంత్ కు, మంత్రి కొండా సురేఖకు సర్దిచెప్పినట్లు చెబుతున్నారు. బీసీ మంత్రి కావడం వల్ల కొండా సురేఖను పదవి నుండి తప్పించకపోవడానికి ప్రధాన కారణం అయితే, రెండో కారణం కొండా సురేఖ కుమార్తె సుష్మిత వ్యాఖ్యలు కూడా ప్రధాన కారణంగా మారింది. మాజీ ఓఎస్టీ సుమంత్ గన్ పెట్టి బెదిరించారన్న ఆరోపణలపై ఆమె మీడియా ముందు మాట్లాడుతూ ఈ వివాదంలోకి సీఎం రేవంత్ రెడ్డిని లాగడం ఇక్కడ కీలక మలుపుగా చెప్పవచ్చు. పోలీలుసులు చెబుతున్నట్లు సుమంత్ గన్ తో బెదిరించిన వ్యవహారం అంతా సీఎం సన్నిహితుడైన రోహిన్ రెడ్డి కార్యాలయంలోనే జరిగింది మీడియా ముందు చెప్పడంతో దీంట్లో సీఎం ను భాగస్వామ్యుడ్ని చెసినట్లయింది. సీఎం రేవంత్ రెడ్డినే గన్ ఇచ్చి పంపారు అన్న వ్యాఖ్యలు తెలంగాణ వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. అంతే కాకుండా సీఎం సోదరులు దందాలు చేస్తున్నారని, వారికి పోలీస్ భద్రత ఎందుకన్న సుష్మిత వ్యాఖ్యలు సీఎంను ఇరకాటంలో పడవేశాయి. అంతే కాకుండా ఢిల్లీలో తన తల్లిని పార్టీ అధ్యక్షుడు ఖర్గే ముందే అవమానించారని చెప్పడం కూడా కొన్ని వర్గాల్లో కొండా సురేఖకు సింపతీని అందిచాయి. సుమంత్ వ్యవహారం సాగదీసి విచారణ జరిపితే అక్కడ రోహిన్ రెడ్డి పైన కూడా విచారణ జరపాలన్న డిమాండ్ కొండా వర్గం నుండి రావచ్చు. ఇది రాజకీయంగా సీఎంకు ఇబ్బదికరంగా మారవచ్చు అన్న కారణంతో హై కమాండ్ కూడా దీన్ని ఇంతటితో వదిలేయాలని ఇరు వర్గాలకు చెప్పినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డే తన తల్లిపై కుట్రకు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించడంతో అటు ప్రజల్లోను సీఎం రేవంత్ వ్యవహారంపై ఆలోచించక తప్పని పరిస్థితి ఏర్పడింది. మరో వైపు మంత్రి పదవి నుండి తప్పించడానికి రెడ్డి మంత్రులు కుట్ర చేస్తున్నారన్న మరో ప్రధాన ఆరోపణ రాష్ట్రంలో కుల పంచాయతీకి తెరలేపినట్లయింది. ఇదే కాకుండా టెండర్ల విషయంలోను తమ వర్గానికి అప్పగించడంలో మంత్రులు జోక్యం చేసుకుంటున్నారన్న అంశాన్ని కూడా సుష్మిత మీడి?య ముందు చెప్పడం పార్టీకి ఇబ్బంది కలిగించేలా పరిణమించాయి. ఈ క్రమంలోనే కొండా సురేఖ మీడి?య ముందు మాట్లాడుతుందని సమాచారం బయటకు రాగానే దీన్ని ఇంతటితో ఆపకపోతే పార్టీకి చెడ్డపేరు రావడం ఖాయమన్న ఆలోచనలతో హైకమాండ్ రంగంలోకి దిగింది. పార్టీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ ఇరు వర్గాలకు సర్దిచెప్పి ప్రస్తుతానికి వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టడం జరిగింది. అయితే ఏది ఏమైనా కొండా సురేఖ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి మధ్య తగాదా ప్రభుత్వంలోని లుకలుకలను బయటపెట్టింది. మంత్రుల మధ్య విబేధాలు ఈ వ్యవహారంతో రచ్చకెక్కాయి. అవినీతి, బెదిరింపులు జరుగుతున్నాయన్న మచ్చ కాంగ్రెస్ సర్కార్ పై పడింది.

# మాటల మంటలు

కరీంనగర్, అక్టోబరు 18, కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం సాగుతోంది. రసమయి బూతు పురాణంతో కూడిన అసహ్య ఆడియో లీక్ గురువారం కలకలం రేపగా తాజాగా శుక్రవారం ఎమ్మె ల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడిన ఆడియో ఒకటి రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. 'మీడియా ప్రతినిధులు అంటే గౌరవంగా ఉండాలి.. మీరు వాడు ఏ ది చెబితే అది రాస్తారా? మీరేమైనా పోస్ట్‌మన్ ఉద్యోగం చేస్తున్నారా? అంటూ ఆడియోలో ఎమ్మెల్యే ఘాటుగా ప్రశ్నించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల వాయిస్‌తో ఉన్న ఈ రెండు ఆడియోలు సోషల్ మీడియా వేదికగా కలకలం రేపుతున్నాయి. రసమయి ఏకంగా కవ్వంపల్లిపైనే కాకుం డా కుటుంబ సభ్యులపై కూడా అసభ్యపదజాలంతో విరుచుకుపడటం కాంగ్రెస్ వర్గీ యుల ఆగ్రహానికి కారణమైంది. ఈ క్రమంలోనే మానకొండూర్ నియోజకవర్గం తి మ్మాపూర్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన కవ్వంపల్లి అనుచరులు కరీంనగర్ సీపీ తో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంతోపాటు మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి మండ ల కేంద్రాల్లో రసమయి బాలకిషన్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించి ఆయన దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అలాగే బెజ్జంకి మండలం గుండారంలోగల రసమయి బాలకిషన్ ఫాంహౌజ్ ముట్టడికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. రెండు గంట లపాటు ఇక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

# శేరిలిగంపల్లి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బంధు..

రంగారెడ్డి,శేరిలింగంపల్లిలో బీసీ జేఏసీ అధ్వర్యంలో బంద్ కొనసాగింది. ఈ బందుకు శేరిలింగంపల్లి లోని బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఎం నాయకులతో పాటు బీసీ సంఘాల నాయకులు అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపారు. బీసీ జేఏసీ నాయకులు సాయిబాబా, జగదీశ్వర్ గౌడ్, శోభన్, నాగేందర్ యాదవ్, సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర లు పాల్గొని బందును విజయవంతం చేశారు...మియాపూర్ వన్, టూ బస్ డిపో లతో పాటు ఫ్రఇబీ బస్ డిపో ముందు బైటయించి బస్సులను కదలకుండా చేశారు.. దింతో 450 బస్సులు డిపోకే పరిమితం అయ్యాయి... అనంతపురం చందానగర్, మియాపూర్, లింగంపల్లి, మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్ చౌరస్తా ల తో పాటు ప్రధాన రహదారుల వెంబడి ర్యాలీలు చేపట్టారు..

# జూబ్లీహిల్స్ పోల్స్ ఆసక్తికరం

హైదరాబాద్, అక్టోబరు 18, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం రసవత్తరంగా సాగుతుంది. ఇప్పటికే నామినేషన్లు వేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంకా మూడేళ్లు సమయం ఉండటంతో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రజల వద్దకు వెళుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలుపు రెండు పార్టీలకు ఎక్కువ అవసరంగా కనిపిస్తుంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ లకు ఈ గెలుపు అవసరం అని ఆ మేరకు నాయకులు శక్తివంచన లేకుండా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.... బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కావడంతో ఉప ఎన్నికల్లోనూ తమ స్థానాన్ని నిలటెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తుంది. అందుకే మరణించిన మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు లభించకపోతే తాము ప్రభుత్వం చేసే ఆరోపణలకు విలువ ఉండదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ నే కోరుకుంటున్నారన్న సంకేతాలు వెళతాయని భావించి అది కొంత వేగంగానే ప్రచారాన్ని నిర్వహిస్తుంది. బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందంటూ వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతున్నారు. మాజీ మంత్రులందరూ రంగంలోకి దిగారు. ఇప్పటికే బస్తీల్లో సభలు పెడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బుల్ డోజర్ వస్తుందంటూ కేటీఆర్ హెచ్చరిస్తున్నారు... మరొకవైపు కాంగ్రెస్ పార్టీకి కూడా ఇది సవాల్ గా మారింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముగ్గురు మంత్రులకు అప్పగించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటిస్తున్నారు. నవీన్ యాదవ్ కుటుంబానికి బస్తీల్లో ఉండే పట్టుతో గెలుపు ఖాయమని భావిస్తున్నప్పటికీ సెంటిమెంట్ భయం కాంగ్రెస్ ను వెంటాడుతుంది. మంత్రులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎన్నికల వేళ రెండు మూడు సభల్లో పాల్గొనే అవకాశముందని అంటున్నారు. కాంగ్రెస్ కు ఈ ఉ ప ఎన్నిక ప్రతిష్టాత్మకం. ఎందుకంటే ప్రజల్లో ఏ మాత్రం ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పుకోవడానికి ఈ ఎన్నికల్లో గెలుపు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఇక బీజేపీ కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను సీరియస్ గా తీసుకుంది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ప్రచారంలో పాల్గొంటున్నారు. కిషన్ రెడ్డి ఎలాగైనా తన సన్నిహితుడైన దీపక్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కిషన్ రెడ్డితో పాటు కేంద్ర మంత్రులు మరికొందరు కూడా రానున్న కాలంలో ప్రచారానికి వచ్చే అవకాశముందని అంటున్నారు. ఈ ఉప ఎన్నికల్లో గెలిచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని, తమను గెలిపిస్తే ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని చెపుతున్నారు. మరి మూడు పార్టీల్లో చివరకు గెలుపు ఎవరిదన్నది వచ్చే నెల 14వ తేదీన తేలనుందిభారీగా పట్టుబడుతున్న నగదుజూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో కట్టుదిట్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తనిఖీలను ఎన్నికల అధికారులు ముమ్మరం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుంచి నేటి వరకూ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న కోటి రూపాయలకు పైగా నగదు పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. టోలి చౌకీ వద్ద 10 లక్షల రూపాయల నగదు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం స్వాధీనం చేసుకుంది. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో నేడు నామినేషన్ ల స్వీకరణ కార్యక్రమం నాలుగో రోజు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకూ ప్రధాన పార్టీల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్ వేశారు.

# బాత్ రూమ్ లైట్ లో కెమెరా

## అడ్డంగా చిక్కిన ఓనర్

హైదరాబాద్, అక్టోబరు 18, హైదరాబాద్‌లో షాపింగ్ మాల్స్ ట్రైల్ రూమ్‌లో సీసీ కెమెరాలు పెట్టి అడ్డంగా దొరికిపోయిన ఘటనలు అనేకం, ఆ తరువాత లేడిసీ హాస్టల్స్ , కాలేజి హాస్టల్స్ బాత్ రూమ్ లో సైతం సీసీ కెమెరాలు పెట్టి బుక్కైన సందర్భాలు అనేకం. అయితే తాజాగా హైదరాబాద్ లో అద్దె ఇంటి ఓనర్లు కొందరు బరితెగించి, ఏకంగా టెనెంట్స్ బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు పెడుతున్నారు. తాజాగా మధురానగర్ పీఎస్ పరిధిలోని జవహార్ నగర్ లో వెలుగు చూసిన ఘటన హైదరాబాద్ నగరంలో పెను సంచలనంగా మారింది.




జవహార్ నగర్ లోని అశొ?క్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్నవారి బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు అమర్చిన తీరు టెనెంట్స్ లో ఆందోళన కలిగిస్తోంది. జవహార్ నగర్‌లోని అశోక్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్న ఫ్యామిలీని టార్గెట్ చేశాడు. వారి ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెళ్లి బాత్ రూమ్ లో సీసీ కెమెరా పెట్టాలని ఫిక్స్ అయ్యాడు. భార్య భర్తలిద్దరూ ఉదయం ఉద్యోగాలకు వెళ్లి, సాయంత్రం ఇంటికి రావడం గమనించాడు. ఈనెల 4వ తేదీన బాత్ రూమ్ లో హోల్డర్స్ మార్చాలి కొత్త హోల్డర్స్ వేయాలంటూ చెప్పి , ఇంటి తాళం తీసుకున్నాడు అశోక్. బాత్ రూమ్ లో లైట్ లోపల సీసీ కెమెరా అమర్చేందుకు ఎలక్ట్రీషియన్ చింటూ సహాయం తీసుకున్నాడు. హోల్డర్ మార్చి, బోల్డర్ లోపల సీసీ కె?మెరా అమర్చారు. సీసీ కెమెరా అమర్చడంతో స్క్రూలు పట్టకపోవడంతో , చుట్టూ టేప్ వేశారు. ఒక్క స్క్రూ మాత్రం బిగించి వదిలేశారు. అలా బాత్ రూమ్ లో ఉన్న బల్బుకు అమర్చిన సీసీ కె?మెరాను ఫోన్ కు అనుసంధానం చేసి, బాత్ రూమ్ లో మహిళ స్నానం చేసే సమయంలో వీడియోలు ఫోన్ లో చూసేవాడు. అలా ఫోన్ లో చూసిన వీడియోలను రికార్డ్ చేసేవాడు. ఇలా బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను గుట్టుచప్పుడు కాకుండా రికార్డ్ చేసేవాడు ఇంటి యజమాని అశోక్ యాదవ్. ఈనెల 4వ తేదీ నుంచి బాత్ రూమ్ బల్బులో సీక్రెట్ గా అమర్చిన సీసీ కెమెరా ద్వారా వీడియోలను ఎలక్ట్రీషియన్ చింటూకు సైతం షేర్ చేసేవాడని సమాచారం. ఇలా గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను ఫోన్ చూస్తూ శునకానందం పొందేవాడు ఇంటి ఓనర్ అశోక్ యాదవ్. ఈనెల 13వ తేదీన బాత్ రూమ్ లో స్నానం చేస్తున్న సమయంలో సీసీ కెమెరా అమర్చిన బల్బు హోల్డర్ నుంచి లైట్ బ్లింక్ అవ్వడం గమనించిన టెనెంట్ ఫ్యామిలీ వెంటనే ఈ విషయాన్ని ఓనర్ కు చెప్పారు. ఇందులో సీసీ కెమెరా పెట్టినట్లు నాకు తెలియదు, ఎలక్ట్రీషియన్ చింటూను అడుగుతానిని చెప్పడంతో, అనుమానం వచ్చిన టెనెంట్ ఫ్యామిలీ షీటీమ్ ను ఆశ్రయించారు. షీటీమ్ రంగంలోకి దిగడంతో బాత్ రూమ్ కెమెరా బాగోతం వెలుగు చూసింది. ఇంటి ఓనర్ అశోక్ ను అదుపులోకి తీసుకున్న షీటీమ్ తమదైన స్టైల్ లో విచారిస్తున్నారు. కేసును మధురానగర్ పిఎస్ కు బదిలీ చేయడంతో ,కేసులో మరో నిందితుడు ఎలక్ట్రీషియన్ చింటూ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగి, మొత్తానికి పాత్రదారి చింటూని సైతం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా రికార్డ్ చేసిన వీడియోలను ఏదైనా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేస్తున్నారా, వివాహిత ప్రైవేటు వీడియోలను ఏం చే?సేవారు అనే విషయాలనను రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు మధురానగరక్ పోలీసులు. ఇలా ఇంటి ఓనర్ కదా అని నమ్మి ఇంటి తాళాలు ఇస్తే ,ఏకంగా బాత్ రూమ్ బల్బులో సీసీ కెమెరాలు పెట్టిన తీరు అద్దెకు ఉండే కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోంది.

# శబరిమలై పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని

సికింద్రాబాద్ , అయ్యప్ప స్వామి మాలధారణ ఎన్నో జన్మల పుణ్యఫలం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ లోని గణేష్ టెంపుల్ వద్ద నుండి శబరిమల వరకు 120 మంది అయ్యప్పలు నిర్వహించే పాదయాత్ర ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ముందుగా ఆలయ పండితులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం వినాయకుడిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అయ్యప్ప స్వాముల పాదయాత్ర ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. గత 18 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పాదయాత్ర గా శబరిమల కు వెళ్ళి అయ్యప్పస్వామి ని దర్శించుకోవడం జరుగుతుందని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి పాదయాత్ర బృందం సభ్యుడు వెంకటేష్ యాదవ్ జాదవ్ తెలిపారు. నవంబర్ 23 వ తేదీన శబరిమల కు చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, ఆకుల హరికృష్ణ, నాగులు, ఓదెల సత్యనారాయణ, హన్మంతరావు తదితరులు ఉన్నారు.

# బీసీలకు న్యాయం కోసం అన్ని పక్షాలు కలిసి రావాలి

## ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్

నిజామాబాద్ ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కాలని ఈ రోజు చేపట్టిన రాష్ట్ర బంద్ కు అన్ని పక్షాలు సంఘీభావం తెలపాలని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ కోరారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్రం తీరుకు నిరసనగా.... నిజామాబాద్ లో బీసీ నాయకులతో కలిసి బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. జనాభాలో ఎవరి సంఖ్య ఎంత ఉంటుందో...వారికి ఆ మేరకు రిజర్వేషన్లు ఉండాలన్న రాహుల్ గాంధీ ఆశయాన్ని ఇక్కడ అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అయితే రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ నేతలు పైకి సహకరించినట్లు ఇక్కడ చెబుతున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మాత్రం సహకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి పంపిస్తే.. చట్టబద్ధత కల్పించకుండా కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అడ్డుపడుతోంది. నిజంగా బీసీలపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే....రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు చొరవతీసుకుని....రాష్ట్రపతిని అఖిలపక్షంతో కలవడానికి ముందుకు రావాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చట్ట పరంగా, న్యాయ పరంగా పోరాటం చేస్తున్నామని చెప్పారు.

# ట్రాఫిక్ పోలీసుల అవగాహనా కార్యక్రమం

సికింద్రాబాద్‌పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం ను పురస్కరించుకోని ప్రత్యేక అవగహన కార్యక్రమం ను ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు,వాటిని పాటించకపోతే విధించె చాలన్ల తో పాటు,ట్రాఫిక్ విభాగంలో ఉపయోగించే పరికరాల పై ప్రత్యేక అవగహన కార్యక్రమంను సికింద్రాబాద్ బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్ స్ట్యూట్ లో నిర్వహించారు..వందలాది మందిగా విద్యార్థిని విద్యార్థులు ఈ అవగహన కార్యక్రమంలో పాల్గొనగా..ట్రాఫిక్ సిబ్బంది వారు వినియోగించే వాహనలు,ట్రాఫిక్ లెజర్ కెమెరాలు ,బాడి కెమెరాలతో పాటు చాలన్ జనరేట్ అయ్యే విధానం నుతెలియజేప్పారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకోని ఉన్నత అధికారుల ఆదేశాలతో ప్రత్యేకంగా ఈ కార్యక్రమంను నిర్వహించమని టిటిఐ ఎసిపి లక్ష్మణ్ తెలిపారు.

# వాసన్ ఆసుపత్రిలో ప్రత్యేక డ్రైవ్

సికింద్రాబాద్.. దీపావళి పండుగ అంటేనే టపాసుల మోత..అందులోనూ చిన్నారులు, పిల్లలు దీపావళి వేళ వివిద రకాల టపాసులు పేలుస్తూ సందడిగా జరుపుకుంటారు. అదే సమయంలో జాగ్రత్తలు పాటించక కళ్లలో నిప్పురవ్వలు పడి చిన్నారులు,గాయాలపాలవుతుంటారు. దీపావళి పండుగ నేపథ్యంలో టపాసులు పేల్చే క్రమంలో 15 ఏళ్ల లోపు చిన్నారులకు కళ్లలో నిప్పురవ్వలు పడి గాయాలైతే ఉచితంగా కంటి చికిత్స అందించేందుకు ముందుకొచ్చి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ వాసన్ కంటి ఆస్పత్రి వైద్యులు ఆశిష్ తెలిపారు. ఈనెల 15 నుండి 24 వరకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చిన్నారులకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు. గత ఏడాది దీపావళి పండుగ సందర్భంగా కళ్లలో నిప్పురవ్వలు పడి గాయపడ్డ చిన్నారుల సంఖ్య గణనీయంగా ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మొదటిసారిగా ఇలాంటి ఉచిత కంటి చికిత్స చేస్తున్నామని, చిన్నారులు టపాసులు పెంచే క్రమంలో తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. టపాసుల మూలంగా కళ్ళకు ఇబ్బందులు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.


# మోపిదేవి దారెటు



గుంటూరు, అక్టోబరు 18, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రాజకీయంగా తన పతనాన్ని తానే కొనితెచ్చుకున్నట్లయింది. గత కొన్ని నెలల నుంచి మోపిదేవి మాట కూడా వినిపించడం లేదు. రాజ్యసభ సభ్యుడిగా ఉండాల్సిన మోపిదేవి వెంకటరమణ రాజీనామా ఇప్పుడు ఖాళీగా గోళ్లు గిల్లుకుంటూనే ఉన్నారు. మహా అయితే.. రానున్న కాలంలో ఎమ్మెల్సీ పదవి దక్కుతుందేమో కానీ.. టీడీపీ ప్రభుత్వంలో మోపిదేవి వెంకటరమణకు మంత్రి పదవి దక్కడం మాత్రం జరిగే పని కాదు. అందులోనూ రేపల్లెలో తన చిరకాల ప్రత్యర్థి అనగాని సత్యప్రసాద్ ఉన్నప్పుడు మోపిదేవిని బొట్టు పెట్టి పిలిచి మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఎంతమాత్రం లేదు. ఇంతోటి దానికి ఎందుకు రాజీనామా చేసి పార్టీ మారారంటూ అనుచరులే ప్రశ్నిస్తున్నారు.. ఇక రేపల్లె నియోజకవర్గంలోనూ వేలు పెట్టే అవకాశం కూడా మోపిదేవి వెంకటరమణకు గాని, ఆయన అనుచరులకు గాని లేదు. అది అనగాని అడ్డా కావడంతో మోపిదేవి నామమాత్రపు నేతగానే మిగిలిపోయారు. వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న మోపిదేవి వెంకటరమణ తన పదవికి రాజీనామా చేశారు. రాజ్యసభకు రాజీనామా చేసి ఆయన ఎమ్మెల్సీగా ఎన్నిక కావాలని భావించారు. కొన్ని నెలల నుంచి మోపిదేవి వెంకటరమణ పదవి కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకూ ఐదు ఎమ్మెల్సీ పోస్టులు భర్తీ అయినా అందులో మోపిదేవి పేరు కనిపించలేదు. మూడు టీడీపీ, జనసేన, బీజేపీ చెరొక స్థానం తీసుకున్నా మోపిదేవి వెంకటరమణకు మాత్రం ఛాన్స్ రాలేదు. .. రానున్న ఖాళీల తర్వాత ఏదైనా మోపిదేవి వెంకటరమణకు ఛాన్స్ ఉంటే ఉండవచ్చు. కానీ ఎమ్మెల్సీకి మించి మోపిదేవి వెంకటరమణ ఎదగలేరన్నది వాస్తవం. ఎందుకంటే వైసీపీ నుంచి వచ్చిన నేత కావడంతో పాటు జగన్ కు జిగిరీ దోస్త్ కావడంతో చంద్రబాబు నాయుడు అంత తేలికగా మోపిదేవిని నమ్మే అవకాశం లేదు. రాజ్యసభ పదవి త్యాగం చేసినందుకు ఎమ్మెల్సీ పదవి దక్కే అవకాశముంది. అదీ ఒక్క ఛాన్స్ వరకూ మాత్రమే అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. వైసీపీలో ఉన్న సమయంలో ఓడిపోయినా మంత్రిని చేసి, తర్వాత అనుకోని పరిస్థితుల్లో రాజ్యసభ పదవికి ఎంపిక చేసిన పార్టీని కాదని మోపిదేవి వెంకటరమణ సైకలెక్కి ఇప్పుడు బాధపడితే ప్రయోజనం ఏముంటుంది?

## విజయసాయిరెడ్డి యాక్టివ్ పాలిటిక్స్...

నెల్లూరు, అక్టోబరు 18, మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. రాజకీయాలకు సన్యాసం చెప్పి తాను వ్యవసాయం చూసుకుంటానని చెప్పిన విజయసాయిరెడ్డికి తిరిగి పాలిటిక్స్ పై మోజు పెరిగిందంటున్నారు. ఆయన తన అత్యంత సన్నిహితుడితో కలసి మాట్లాడినప్పుడు ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిసింది. అయితే వైసీపీకి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి బీజేపీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న ప్రచారం జరిగింది. కానీ సాయిరెడ్డి ఇప్పటి వరకూ ఆ పార్టీలో చేరలేదు. బీజేపీ అయినా ఆయనను కాదనుకుని ఉండాలి. లేకుంటే అది ప్రచారానికే పరిమితమయి ఉండాలి. కానీ విజయసాయిరెడ్డి ఇప్పుడు ఏ పార్టీలో చేరతారన్నది ఆసక్తికరంగా మారింది. వైసీపీలో చేరే అవకాశాలు ఎంత మాత్రం లేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ మద్యం కేసులో విజయసాయిరెడ్డి ఇచ్చిన లీకులు కావచ్చు. తర్వాత వైఎస్ షర్మిలతో భేటీ అవ్వడంతో జగన్ పార్టీలోకి రీఎంట్రీ అనేది జరగని పని అని అందరూ అభిప్రాయపడుతున్నారు. అందులో వైఎస్ జగన్ విషయంలో సాయిరెడ్డిని తిరిగి చేర్చుకునేది ఉండకపోవచ్చు. విజయసాయిరెడ్డి చెప్పిన తర్వాత ఏపీ మద్యం కేసులో రాజ్ కేసిరెడ్డి పేరు బయటకు రావడంతో పాటు పలు రకాల ఆరోపణలు చేయడం, జగన్ పై కోటరీ అంటూ విమర్శలు చేయడంతో విజయసాయిరెడ్డిని జగన్ పార్టీలోకి తిరిగి చేర్చుకునే అవకాశాలుండకపోవచ్చు. ఇక విజయసాయిరెడ్డి టీడీపీలో చేరాలనుకున్నప్పటికీ బహుశా చంద్రబాబు నాయుడు అంగీకరించే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్ తో పాటు పార్టీపైన చేసిన విమర్శలను క్యాడర్ ఎవరూ మర్చిపోలేదు. సాయిరెడ్డిని పార్టీలో చేర్చుకుంటే క్యాడర్ నుంచే అసహనం వ్యక్తమయ్యే అవకాశముంది. ఇక ఆయనకు ఏపీలో మిగిలిన పార్టీలు ఒక రెండే రెండు. ఒకటి జనసేన రెండు కాంగ్రెస్. జనసేనలో చేరాలనుకున్నప్పటికీ అది కూడా సాయిరెడ్డికి సాధ్యం కాకపోవచ్చు. చేరినా నామమాత్రపు నేతగానే మిగిలిపోవచ్చు. ఇకపోతే మిగిలింది కాంగ్రెస్ ఒక్కటే. ఏపీలో ఏమీ లేని కాంగ్రెస్ కు వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ గా ఉండటంతో కీలకంగా మారే అవకాశముంటుంది. షర్మిలకు రాజకీయంగా వెన్నుదన్నుగా ఉంటారన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తుంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.



# ఫ్యూచర్ లీడర్ లోకేష్ నా...

విజయవాడ, అక్టోబరు 18,చంద్రబాబు తర్వాత ఎవరు.. ఈ ప్రశ్నకు టీడీపీలో అయితే ఆన్సర్ వెంటనే వస్తుంది నారా లోకేష్ అని..! మరి కూటమి ప్రభుత్వంలో ఎవరు..? అది చెప్పడం కొంచం కష్టం.. అయితే ఆ కష్టాన్ని ప్రధాని మోదీ ఈజీ చేస్తున్నారా.. ? నారా లోకేష్‌ను ఫ్యూచర్ లీడర్‌గా రెడీ చేస్తున్నారా..?ఏపీలో ఎన్నికలు కొత్త 'సన్‌రైజ్'ను తీసుకురావచ్చు, కానీ 'సన్ సెట్' కూడా జరుగుతుంది" అని మోదీ చంద్రబాబు, లోకేష్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఇక్కడ సన్‌సెట్ అంటే నారా లోకేష్ రాజకీయ భవితవ్యం ఆ ఎన్నికలతో ముగిసిపోతుందన్నది మోదీ మాటల అంతరార్థం అదే నరేంద్రమోదీ .. అదే కర్నూలులో ఇప్పుడు ప్రధానిగా అధికారిక హోదాలో నారా లోకేష్ కు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. అవసరానికి మించి ఎలివేషన్ ఇస్తున్నారు. చిన్నబాబుతో ప్రత్యేక సమావేశాలు.. ఆయన్ను ప్రత్యేకంగా పొగడటాలు.. ట్వీట్‌లలో ప్రత్యేక ప్రస్తావనలు..వీటన్నింటి ద్వారా ప్రధాని మోదీ నారా లోకేష్ ఫ్యూచర్ లీడర్ అన్న సంకేతాలు ఇస్తున్నారా..?ప్రస్తుతానికి ఇది అప్రస్తుతమే కానీ? ఓ చర్చ అయితే పార్టీలో నడుస్తుంటుంది కదా.. టీడీపీలో అయితే దీనిపై పెద్దగా ఆలోచించడానికేం ఉండదు.. చంద్రబాబు తర్వాత లోకేషే.. ! అయితే పార్టీలో పొజిషన్ కాకుండా.. ప్రభుత్వంలో పొజిషన్ గురించి మాట్లాడుకున్నప్పుడు దీనికి ఆన్సర్ చెప్పడం అంత సులభం కాదు. పైగా చంద్రబాబు యాక్టివ్‌గా ఉన్నంత కాలం ఆయన నాయకత్వమే ఉండే అవకాశం ఉంటుంది. ఏపీలో బీజేపీ మైనర్ పార్టీ కాబట్టి.. ఈ కూటమిలో కీలకంగా ఉన్న జనసేన, బాగా పాపులారిటీ ఉన్న జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా లోకేష్ కు పోటీదారు అవుతారు. అయితే ఈ డిస్కషన్ రాకుండా చేసేందుకు రెండు పార్టీల నేతలు ఈ చర్చను రానివ్వరు. పైగా పవన్ కల్యాణ్ చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వంలో ఇంకో 15 ఏళ్లు ఉండాలని పలు సందర్భాల్లో చెప్పారు. లోకేష్ కూడా తన రాజకీయ భవితవ్యంపై చర్చ రాకుండా జాగ్రత్త పడతారు.. కూటమి ప్రభుత్వ ప్రమాణ స్వీకారం జరిగిన విషయాన్ని గుర్తుచేసుకుంటే.. అప్పట్లో పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ ఇచ్చిన ప్రాధాన్యత తెలుస్తుంది. ప్రమాణ స్వీకార వేదికపై పవన్‌ను ప్రత్యేకంగా పక్కకు పిలవడం? ఆ తర్వాత అమరావతి 2.0 కార్యక్రమంలోనూ పవన్ కు ప్రాధాన్యత ఇవ్వడం? మరో సందర్భంలో ఆయన్ను పెనుగాలిగా అభివర్ణించారు. ఇప్పటికీ పవన్ కల్యాణ్ పట్ల ఆ ప్రత్యేకమైన అభిప్రాయం ఉంది. అయితే ఈ మధ్య కాలంలో లోకేష్ ఢిల్లీ స్థాయిలో రైజ్ అయ్యారు. కూటమిలో కీలకంగా ఉన్నప్పటికీ జాతీయ స్థాయిలో మాత్రం లోకేష్ లో ప్రొఫైల్ మెయింటెయిన్ చేసేవారు. అయితే విశాఖలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం తర్వాత లోకేష్ రేంజ్ పెరిగింది. గిన్నీస్ రికార్డ్ స్థాయిలో దాని నిర్వహణ విషయంలో లోకేష్ చూపిన చొరవను ప్రధాని గుర్తించారు. వేదిక మీదనే ప్రత్యేక స్థానాన్నిచ్చారు. ఆ తర్వాత వచ్చి తనను కలవాలంటూ పిలిచారు. ప్రధాని ఆహ్వానం మేరకు లోకేష్ కుటుంబంతో సహా వెళ్లి మోదీని కలిశారు. ఆయనతో కలిసి దాదాపు గంటన్నర సేపు డిన్నర్ మీటింగ్ చేశారు. అప్పటి నుంచే మోదీతో లోకేష్ అటాచ్‌మెంట్ పెరిగింది. ఆ తర్వాత లోకేష్ ఢిల్లీ వెళ్లడం కూడా పెరిగింది. చాలామంది కేంద్రమంత్రులను తరుచూ కలుస్తున్నారు. గుగూల్ ను విశాఖకు రప్పించడంతో ఆయన ఖ్యాతి అమాంతం పెరిగిపోయింది. ప్రధాని సహకారం లేకుండా ఇది జరిగే



అవకాశం లేదు. యోగాంధ్ర సక్సెస్ గురించి ఆయన కేంద్ర కేబినెట్‌లో మాట్లాడారు. నిన్న కర్నూల్ పర్యటన తర్వాత.. ట్వీట్ చేసిన ప్రధానమంత్రి? ప్రత్యేకంగా లోకేష్‌ను మెన్షన్ చేశారు. దీనిని బట్టే ఆ ట్వీట్‌కు ఉన్న ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. ప్రత్యేకంగా చెప్పడానికి లోకేష్ ఏమీ ముఖ్యమంత్రి కాదు కదా? లోకేష్‌కు ఆ స్థాయి ఎలివేషన్ ఇవ్వడానికి ప్రధానికున్న ప్రధానమైన కారణం ఏంటి.ఈ ఎన్నికల్లో అప్రతిహత విజయంతో కూటమి ఏపీలో తిరుగులేని స్థానంలో ఉంది కానీ.. 2019కి ముందు పరిస్థితి వేరు. ప్రధాని హోదాలో నరేంద్ర మోదీతో సహా.. బీజేపీ మొత్తం లోకేష్‌ను కూడా టార్గెట్ చేసింది. అంటే 2019కి ముందు నారా లోకేష్ పై ప్రధాని మోదీకి తీవ్రమైన వ్యతిరేకత భావం ఉంది. వారసత్వంగా వచ్చి ప్రజలపై పెత్తనం చేయాలనుకుంటున్నారని భావనకు వచ్చారు. సమర్థత ఉన్న వారసులను ప్రోత్సహించడానికి మోదీ వెనుకాడరు. కానీ ప్రజలపై బలవంతంగా రుద్దితేనే వ్యతిరేకిస్తున్నారు. లోకేష్ విషయంలో అప్పట్లో ఆయన అదే ఫీల్ అయ్యారని ప్రచారసభల్లోని మాటలను బట్టి అర్థమైపోతుంద ఆ తర్వాత ఐదేళ్లకు పరిస్థితులు మారాయి. 2024లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే ఈ కూటమి కట్టడంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ చూపారని.. బీజేపీని టీడీపీని కలపడానికి తన వంతు కృషి చేశారని జనసేన నేతలు .. పవన్ కల్యాణ్ కూడా చెబుతుంటారు. దానికి తగ్గట్లుగా ప్రధాని ఆయనకు ప్రాధాన్యం కూడా ఇచ్చారు. "రాష్ట్రవ్యాప్తంగా 'సూపర్ జీఎస్టీ , సూపర్ సేవింగ్స్' ప్రచారాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. సృజనాత్మక పోటీల ద్వారా, యువతలో జీఎస్టీ పట్ల అవగాహన పెంచగలిగారు.." అని అభినందించారు. ప్రత్యేకంగా ట్వీట్ కూడా చేశారు. ఇటీవలి కాలంలో ప్రధాని మోదీ .. నారా లోకేష్ పై ప్రత్యేకమైన అభిమానం చూపిస్తున్నారు. వ్యక్తిగత అంశాలపైనా సలహాలు ఇస్తున్నారు. కర్నూలులో హెలికాప్టర్ వద్ద ఆహ్వానం పలికినప్పుడు బాగా బరువు తగ్గావు అని లోకేష్‌ను అభినందించారు. లోకేష్ పై ప్రధాని మోదీ.. కూటమిలో పార్టీ నేత అయినందునే అభిమానం చూపిస్తున్నారని అనుకోలేము. వారసుడు అనే వ్యతిరేకతను మోదీ తుడిచేసుకున్నారని ఆయన సామర్థ్యాన్ని గుర్తించారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. చంద్రబాబు తర్వాత లోకేష్ నాయకత్వాన్ని అన్ని రకలుగా మోదీ గుర్తిస్తున్నారా అన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. జరుగుతున్న సంఘటనలు దానిని బలపరుస్తున్నాయి కూడా..!ఇక్కడ ఇంకో విషయం జాగ్రత్తగా చూడాలి. పొత్తులతో పార్టీలను నడుపుతున్నప్పుడు.. మిత్రుల మనోభావాలను పట్టించుకోవాలి. పవన్ కల్యాణ్ నిర్ద్వందంగా చంద్రబాబు నాయకత్వాన్ని సమర్థిస్తున్నారు. ఇంకో 15 ఏళ్లైనా ఆయన నేతృత్వంలో పనిచేయడానికి సిద్ధమే అన్నట్లు మాట్లాడుతున్నారు. పవన్ కల్యాణ్ అలా అంటున్నారుని కానీ.. ఆయన పార్టీ క్యాడర్ మాత్రం ఆయన్ను ఎప్పుడు సీఎంగా చూద్దామా అన్న ఆతృతలో ఉంది. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు వారికి నచ్చడం లేదు కూడా .. ఇక్కడ ఇంకో విషయం జాగ్రత్తగా చూస్తే.. పవన్ చంద్రబాబు నాయకత్వాన్ని అన్నారు కానీ.. టీడీపీ నాయకత్వం అనలేదు. అంటే టీడీపీలో ఎవరైనా అని చెప్పలేదు. అదే సమయంలో లోకేష్‌పైన వ్యతిరేకత కూడా వ్యక్తం చేయలేదు. ఆయనతో చాలా సోదర, సుహృద్భావ రిలేషన్‌ను కొనసాగిస్తున్నారు. అంతేకాదు.. మరికొన్ని మంత్రిత్వ శాఖలను లోకేష్ నిర్వహించగలరు అని చెప్పడం ద్వారా ఆయన కూడా లోకేష్‌కు ఎలివేషన్ ఇస్తున్నట్లే అనుకోవచ్చు. ప్రస్తుతానికి అమరావతి, పోలవరం, విశాఖ ఆర్థిక రాజధాని, రాయలసీమ ఇండస్ట్రియల్ కేపిటల్ అనే స్పష్టమైన ఫోకస్‌తో కూటమి నడుస్తోంది. చంద్రబాబు నాయకత్వం విషయంలో కూటమిలో వాళ్లకు ఇసుమంతైనా వ్యతిరేకత లేదు. కాకపోతే.. ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనలు.. ప్రధాని స్థాయి వాళ్లు స్పందనలు లోకేష్ ప్రాధాన్యతను పెంచాయి. అందుకే ఆయన ఫ్యూచర్ లీడర్ అనే చర్చకు దారితీశాయి.

# డ్రోన్ హబ్ గా కర్నూలు

కర్నూలు, అక్టోబరు 18,కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో 300 ఎకరాల్లో ఈ డ్రోన్ హబ్ ఏర్పాటు కానుంది. ఇక్కడ విమానాశ్రయం, ఫ్లై జోన్ ఉండటం కారణంగానే ప్రభుత్వం ఓర్వకల్లులో ఈ హబ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అయితే, అందరూ అనుకున్నట్లు ఇది కేవలం డ్రోన్ తయారీ కేంద్రం కాదు. ఇది డ్రోన్‌కు సంబంధించి అన్ని విషయాలకు సమగ్ర కేంద్రంగా నిలవనుంది.ఈ హబ్‌లోనే తయారు చేస్తారు. తయారు చేసిన డ్రోన్లను అన్ని విధాలా పరీక్షించే సదుపాయాలు కల్పిస్తారు. అంతే కాకుండా, వివిధ రకాల సాంకేతికతలను కలబోసి కొత్త తరం డ్రోన్ల తయారీ కోసం పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాలను ఈ డ్రోన్ హబ్‌లో ఏర్పాటు చేస్తారు. దీంతో పాటు డ్రోన్ల మరమ్మతులు స్టేషన్స్ ఉంటాయి. ఇక డ్రోన్లకు అవసరమైన సర్టిఫికేషన్ (ధృవీకరణ) వంటి సదుపాయాలన్నీ ఇక్కడ లభిస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, ఎండ్ టు ఎండ్ సొల్యూషన్స్ అందించడమే ఈ డ్రోన్ హబ్ ముఖ్య లక్ష్యం.కర్నూలులోని ఓర్వకల్లులో ఏర్పాటు చేసే డ్రోన్ హబ్‌కు ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే, ప్రపంచంలోనే అతిపెద్ద కామన్ డ్రోన్ టెస్టింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయనున్నారు. ఇది తయారయిన డ్రోన్ల నాణ్యతకు హామీకి, సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రంగా మారుతుంది.ఇక్కడ డ్రోన్లను తయారు చేయడమే కాదు. వీటిని ఆపరేట్ చేసే డ్రోన్ పైలట్‌లు, టెక్నీషియన్లు, ఇంజనీర్లను తయారు చేయడానికి శిక్షణా అకాడమీలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు నెలకొల్పుతారు. దీని ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.ఓర్వకల్లు ప్రాంతం కర్నూలు విమానాశ్రయం, జాతీయ రహదారులకు అనుకూలంగా ఉండటమే కాకుండా, హైదరాబాద్-బెంగళూరు వంటి ప్రధాన నగరాలకు దగ్గరగా ఉండటం వల్ల ఈ ప్రాంతం పారిశ్రామికంగా అనుకూలంగా ఉంటుంది. డ్రోన్ హబ్ ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోనున్నాయి.కర్నూలులో ఈ డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఈ రంగంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలవుతుంది. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన డ్రోన్ పాలసీ ద్వారా సుమారు వేయి కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రానున్న ఐదేళ్లలో దాదాపు 3 వేల కోట్ల రాబడి వస్తుందని అంచనా. అయితే, ఈ డ్రోన్ సిటీలో ఇప్పటికే డ్రోన్ రంగంలో మంచి పేరున్న సంస్థ గరుడ ఏరోస్పేస్ వంద కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. డ్రోన్ల తయారీ, మరమ్మతులకు సంబంధించిన డ్రోన్-యాజ్-ఎ-సర్వీస్ అందించే అనేక దేశీయ, విదేశీ కంపెనీలను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. దీంతో అనేక దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తమ పెట్టుబడులను ఈ డ్రోన్ సిటీలో పెట్టేందుకు చర్చలు ప్రారంభించాయి.పెరగనున్న ఉపాధి అవకాశాలుడ్రోన్ హబ్ ద్వారా భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగానూ 40 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించవచ్చని అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా, ఇక్కడ ఏర్పాటు చేసే నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా 25 వేల మందికి డ్రోన్ పైలట్‌లుగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో పెద్ద ఎత్తున యువతకు ఉపాధి లభిస్తుందని ఈ రంగంలోని నిపుణులు చెబుతున్నారు.

# మధ్యవర్తులను సంప్రదించకండి

తిరుమల ,శ్రీవారి భక్తులకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేసారు. భక్తులు టీటీడీ వెబ్సైట్లో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలి.. దర్శనం లేదా వసతి కోసం ఏ మధ్యవర్తులను సంప్రదించవద్దు. భక్తులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం.. భక్తులను మోసం చేస్తున్న దళారీలపై చర్యలు తీసుకోవడానికి టీటీడీ ప్రత్యేక డ్రైవ్ కూడా ప్రారంభించింది. తిరుమలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచడానికి మనమంతా కలిసి కృషిచేద్దామని అన్నారు. మరోవైపు, ఒక దళారీ తెలంగాణ భక్తులను మోసం చేసిన ఉదంతం బయటపడింది. ఆశోక్ అనే దళారీ శ్రీవారి సేవా టికెట్లు ఇప్పిస్తానని భక్తుల నుంచి రూ.4 లక్షలు వసూలు చేసాడు. డబ్బులు ఆన్లైన్ ద్వారా వేయించుకున్న అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ చేసాడు. దళారీ అశోక్ ఫోన్ పనిచేయకపోవడంతో విజిలెన్స్ అధికారులకు భక్తుడు ఫిర్యాదు చేసాడు. భక్తుడి ఫిర్యాదు మేరకు తిరుమల పోలీసులు కేసు నమోదు చేసారు.

# వైజాగ్ లో రహేజ పెట్టుబడులు

విశాఖపట్టణం, అక్టోబరు 18, విశాఖలో ఇదివరకే గూగుల్, టీసీఎస్ డేటా సెంటర్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాయి. పలు కొత్త సంస్థలు, ఐటీ కంపెనీలు నగరానికి వస్తే త్వరలోనే విశాఖ రూపురేఖలో మారనున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ నిర్మాణ సంస్థ కె.రహేజా కార్పొరేషన్ విశాఖలో ఇన్వెస్ట్ చేయడానికి నిర్ణయం తీసుకుంది. విశాఖలో త్వరలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లు, ఐటీ సంస్థలకు అవసరమైన వాణిజ్య, నివాస భవనాల సముదాయాలు నిర్మించేందుకు రహేజా సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వస్తుందిఈ ప్రాజెక్టు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు, అలాగే ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి వీలుంటుంది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ రూ.2,172.26 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. మధురవాడ ఐటీ హిల్ నంబరు-3లో 27.10 ఎకరాలు భూమిని ప్రాజెక్టు కోసం కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 9,681 మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయని రహేజా సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనలో పేర్కొంది.విశాఖలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఇటీవల ఢిల్లీలో సంస్థ ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గూగుల్ సంస్థ ఏపీలో ఏకంగా 1.33 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రారంభంతో పలు ఐటీ, దాని అనుబంధ సంస్థలు నగరానికి రాబోతున్నాయి. ఈ సంస్థల ఏర్పాటుకు ఆఫీసు స్థలాలు కావాలి. ప్రస్తుతం మిలీనియం టవర్ 1, 2లో సుమారు 6 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలం టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలకు కేటాయించారు. విశాఖకు కొత్తగా రాబోతున్న కంపెనీలకు కార్యాలయ స్థలాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రహేజా సంస్థ చేపట్టే ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం ఆఫీసు కార్యాలయాల కోసం అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు, అలాగే భారీ ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి దోహదపడనుంది.మొదటి దశలో 2028 నాటికి వాణిజ్య భవనాలను, నివాస సముదాయాలను 2030 నాటికి పూర్తి చేయాలని రహేజా సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పనుల కోసం రూ.663.42 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. ఫస్ట్ ఫేజ్ ప్రాజెక్టు పనులతో 9.59 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి రానుందిరెండో దశలో 2031 నాటికి వాణిజ్య భవనాలను, 2035 నాటికి నివాస సముదాయాలను పూర్తిచేసేందుకు రహేజా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. రెండో దశలో రూ.1,418.84 కోట్లు వెచ్చించనుంది. తద్వారా 19.06 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులోకి తెస్తామని సంస్థ ఏపీ ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనల్లో పేర్కొంది.

## ఆత్మకూరులో ఆనం రామనారాయణ రెడ్డి పర్యటన


ఆత్మకూరు,స్వర్ణాంధ్ర...స్వచ్ఛ ఆంధ్ర ... కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు ఆంజనేయ స్వామి గుడి సమీపంలోని మున్సిపల్ డంపింగ్ యార్డ్ ను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శనివారం పరిశీలించారు. ప్రతినెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర.. ఈవారం క్లీన్ ఎయిర్ (స్వచ్ఛమైన గాలి) థీమ్ తో కార్యక్రమాలు జరుగుతున్నాయి. మంత్రి మాట్లాడుతూ చెత్తరహిత ఆత్మకూరు సాధనే లక్ష్యం. ప్లాస్టిక్ నిషేధం, కాలుష్య నివారణ, పరిసరాల పరిశుభ్రతతోనే ఆహ్లాదకరమైన వాతావరణం, స్వచ్ఛమైన గాలి లభ్యం అని అన్నారు

# దీపావళికి గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ముఖ్యమైన జాగ్రత్తలు!




దీపావళి అంటే ఆనందోత్సాహాల పండుగ. అయితే, ఈ సమయంలో కాలుష్యం కూడా పెరుగుతుంది. కాబట్టి, అందరూ జాగ్రత్తగా ఉండాలి. మరి ముఖ్యంగా, గర్భిణీ స్త్రీలు దీపావళి సమయంలో వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పొగ, బిగ్గరగా శబ్దం, స్వీట్లు అధికంగా తీసుకోవడం హానికరం. పుట్టబోయే బిడ్డకు కూడా ప్రమాదం. కాబట్టి, ఈ పండుగ సీజన్‌లో తల్లులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.బయటకు వెళ్లకండి పటాకుల నుండి వెలువడే పొగ, రసాయనాలు గాలిలో కార్బన్ కణాలను పెంచుతాయని నిపుణులు అంటున్నారు. ఇది గర్భిణీ స్త్రీలలో శ్వాస తీసుకోవడంలో సమస్యలను కలిగిస్తుంది. ఇది పుట్టబోయే బిడ్డపై కూడా కొంత ప్రభావం చూపుతుంది. దీపావళి సందర్భంగా గర్భిణీ స్త్రీలు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండటం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బయటకు వెళ్లడం తప్పనిసరి అయితే, మాస్క్ ధరించాలని చెబుతున్నారు. ఈ సమయంలో మీకు ఏవైనా శ్వాస సమస్యలు ఎదురైతే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని హెచ్చరిస్తున్నారు.ఎక్కువ స్వీట్లు తినకండి..గర్భిణీ స్త్రీలు దీపావళి రోజున స్వీట్లు తినవచ్చు, కానీ వాటి పరిమాణాన్ని గుర్తుంచుకోవడం ముఖ్యం అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అధిక స్వీట్లు తీసుకోవడం వల్ల గర్భధారణ మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుంది, ముఖ్యంగా అధిక బరువు ఉన్న లేదా కుటుంబంలో ఎవరికైన షుగర్ ఉన్నా అలాంటి మహిళలు తక్కువ స్వీట్లు తీసుకోవాలి. ఎక్కువగా వేయించిన లేదా కారంగా ఉండే ఆహారాన్ని తినకుండా జాగ్రత్త వహించాలి. అలాగే, తాగే నీరుపై ప్రత్యేక శ్రద్ధ వహించండి. రోజుకు కనీసం ఎనిమిది నుండి పది గ్లాసుల నీరు తాగాలని నిపుణులు సూచిస్తున్నారు.ఒత్తిడి నుండి దూరంగా ఉండండిదీపావళి పండుగ అని ఇంటిని శుభ్రం చేయడం, పూజకు సిద్ధం కావడం, అతిథులను కలవడం వల్ల అలసిపోవడం సర్వసాధారణం, కానీ గర్భిణీ స్త్రీలు తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. మీరు ఒత్తిడికి గురైనట్లు లేదా అలసిపోయినట్లు అనిపిస్తే లోతైన శ్వాస తీసుకోండి, ధ్యానం చేయండి. కుటుంబ సభ్యుల నుండి మద్దతు పొందండి. వైద్యులు సూచించిన పనులు మాత్రమే చేయండి. ఎక్కువగా శ్రమపడి ఆరోగ్య సమస్యలు తెచ్చుకోకండి. మీరు ఎంత ప్రశాంతంగా ఉంటే మీ బిడ్డ అంత ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఓరి దేవుడా.. నిలబడి నీళ్లు తాగితే ఇన్ని ఆరోగ్య సమస్యలా..?



శరీరానికి నీరు ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే. ఇది మన శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడమే కాకుండా మన అవయవాలు సరిగ్గా పనిచేయడానికి కూడా సహాయపడుతుంది. కానీ, చాలా కాలంగా నీరు తాగడానికి సరైన మార్గం గురించి చర్చ జరుగుతోంది. నిలబడి ఉన్నప్పుడు నీరు తాగకూడదని అంటారు. దీనికి కారణం అందరికీ తెలియకపోయినా, చాలా మంది ఈ నియమాన్ని పాటిస్తారు. అయితే, నిలబడి ఉన్నప్పుడు నీరు తాగడం ఆరోగ్యానికి మంచిది కాదా? ఈ విషయంపై ఆయుర్వేద నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు తెలునుకుందాం..ఆయుర్వేద నిపుణుల ప్రకారం, నిలబడి నీరు తాగినప్పుడు, అది అన్నవాహిక ద్వారా నేరుగా కడుపులోకి వెళుతుంది. ఇది అజీర్ణం లేదా అసౌకర్యాన్ని కలిగిస్తుంది, కాబట్టి కూర్చుని నెమ్మదిగా నీరు తాగడం మంచిది.నిలబడి నీరు తాగడం వల్ల కలిగే సమస్యలు?సాధారణంగా నిలబడి నీరు తాగడం మంచిది కాదు. ఇది మోకాళ్లకు నేరుగా హాని కలిగించకపోయినా.. జీర్ణవ్యవస్థ, మూత్రపిండాలను ఖచ్చితంగా ప్రభావితం చేస్తుందని ఆయుర్వేద, ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.జీర్ణక్రియను ప్రభావితం చేస్తుంది: నిలబడి నీరు తాగినప్పుడు, అది అన్నవాహిక ద్వారా త్వరగా కడుపులోకి ప్రవేశిస్తుంది. ఈ వేగవంతమైన వినియోగం జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. అజీర్ణం లేదా గ్యాస్ సమస్యలకు దారితీస్తుంది.మూత్రపిండాల నొప్పికి కారణం: నిలబడి నీరు తాగడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి పెరుగుతుంది. కాలక్రమేణా, ఇది మూత్రపిండాలలో ద్రవం నిలుపుదలకు దారితీస్తుంది. చివరికి మూత్రపిండాల నొప్పికి దారితీస్తుంది. నిలబడి నీరు తాగడం వల్ల అది ఫిల్టర్ కాకుండా త్వరగా కడుపులోకి ప్రవేశిస్తుంది. దీనివల్ల మూత్ర నాళంలో నీటిలో మలినాలు పేరుకుపోతాయి. అంతే కాదు, ఇది మూత్రపిండాల పనితీరును కూడా ప్రభావితం చేస్తుంది. మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతుంది.పోషకాల శోషణ లేకపోవడం: మీరు నిలబడి నీరు తాగినప్పుడు అవసరమైన పోషకాలు, విటమిన్లు కాలేయం, జీర్ణవ్యవస్థ ద్వారా సరిగ్గా గ్రహించలేరు.నరాల చికాకు: నిలబడి నీరు తాగడం వల్ల శరీరంలోని ద్రవ సమతుల్యత దెబ్బతింటుంది. ఇది నరాల చికాకుకు కారణమవుతుందని కూడా అంటారు.ఆయుర్వేదం ప్రకారం, నీటిని ఎప్పుడూ కూర్చున్నప్పుడు, ప్రశాంతంగా, చిన్న సిప్స్‌లో తాగాలి. నిలబడి లేదా తొందరపడి నడుస్తున్నప్పుడు తాగకూడదు. రోజుకు కనీసం 2 నుండి 3 లీటర్ల నీరు తాగడం ఆరోగ్యానికి మంచిది.

# దీపావళికి విపరీత రాజయోగంతో నక్కతోక తొక్కేది వీరే!

జ్యోతిషశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం దీపావళి పండుగ అరుదైన రాజ యోగాలతో అన్ని రాశుల వారికి విశేషమైన ఫలితాలను ఇవ్వబోతుంది. అదృష్టాన్ని ఇచ్చే బృహస్పతి అక్టోబర్ 18వ తేదీన అంటే నేడు కర్కాటక రాశిలోకి ప్రవేశించి డిసెంబర్ 5వ తేదీ వరకు కర్కాటక రాశి లోనే ఉంటాడు. విపరీత రాజయోగం.. అదృష్ట రాశులు బృహస్పతి కర్కాటక రాశి లో సంచరించే సమయంలో, బృహస్పతి రాశి అయిన మీనరాశిలో శని తిరోగమనంలో సంచరిస్తూ ఉంటాడు. శని, మరియు బృహస్పతి ల కలయిక విపరీత రాజయోగాన్ని ఏర్పరుస్తుంది. 12 సంవత్సరాల తర్వాత ఈ విధంగా విపరీత



రాజయోగం కారణంగా కొన్ని రాశుల వారికి అదృష్టం కలిసి వస్తుంది. ఆ రాశుల గురించి తెలుసుకుందాం. మరిన్ని కనుగొనండి తెలంగాణ వార్తలు రాజకీయ విశ్లేషణ జ్యోతిష్యం సేవ బిజినెస్ సేవలు లైవ్ టీవీ సేవలు సింహరాశి సింహరాశి జాతకంలో 6 మరియు ఏడవ గృహాలను పాలించే శని 8వ గృహంలో ఉంటాడు. సింహరాశి జాతకులకు శని యొక్క సడే సతి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సమయంలో వీరి దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించబడతాయి. కుటుంబంతో నాణ్యమైన సమయాన్ని గడుపుతారు. కెరీర్ కు అడ్డంకులు తొలగుతాయి. రియల్ ఎస్టేట్ మరియు వాహన సంబంధిత వెంచర్ల నుండి గణనీయమైన ప్రయోజనాలు పొందుతారు. ఆధ్యాత్మికత వైపు మొగ్గుచూపుతారు. మతపరమైన కార్యక్రమాలలో పాల్గొంటారు. ధనస్సు రాశి ధనస్సు రాశి జాతకులకు శని మరియు బృహస్పతి సంయోగం కారణంగా ఏర్పడే విపరీత రాజయోగం అనేక ప్రయోజనాలను తెస్తుంది. ధనుస్సు రాశి జాతకులు ఆధ్యాత్మికత వైపు మొగ్గ చూపుతారు. ఈ సమయంలో వీరి ఆరోగ్యం బాగుంటుంది. దీర్ఘకాలిక కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. ఊహించని ఆర్థిక లాభాలు పొందే అవకాశం ఉంది .ధనుస్సు రాశి వారు వ్యాపారంలో గణనీయమైన పురోగతిని సాధిస్తారు. ధనత్రయోదశి నాడు ఈ జాగ్రత్తలు పాటించండి చాలు.. ధనలక్ష్మి మీ ఇంటికి నడిచొస్తుంది! తులారాశి తులా రాశి జాతకులకు శని మరియు బృహస్పతి సంయోగం కారణంగా ఏర్పడే విపరీత రాజయోగం సానుకూల ఫలితాలను ఇస్తుంది. తులా రాశిలో 6వ ఇంట్లో శని తిరోగమనంలో ఉంటాడు. బృహస్పతి స్థానానికి సంబంధించి బృహస్పతి పదవ ఇంట్లో ఉంటాడు. దీంతో ఈ రాశిలో జన్మించిన వారు అనేక రంగాలలో అపారమైన విజయాలను పొందుతారు. వీరి సామాజిక స్థితి వేగంగా మారుతుంది. జీవితంలో సంతోషం ఉంటుంది. ఉద్యోగంలో ఉన్నవారికి ప్రత్యేకమైన ప్రయోజనాలు ఉంటాయి. పనిలో మీ స్థానం బలపడుతుంది. కెరీర్లో కొత్త విజయాలు వస్తాయి.

# దీపావళి రోజు పొరపాటున కూడా ఇంట్లో ఈ పని చేయొద్దు..!




భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో భిన్న భాషలు, భిన్న ఆచారాలు ఉన్నప్పటికీ దీపావళి పండుగ మాత్రం అందరినీ ఒక్క తాటిపైకి తెచ్చే పండుగగా నిలుస్తుంది. చీకటిని తొలగించి వెలుగును ఆహ్వానించే ఈ పండుగను దేశమంతా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. అక్టోబర్ 20న ప్రతి ఇల్లు దీపాల వెలుగులతో మెరిసిపోనుంది. ఆరోజు లక్ష్మీదేవిని పూజించి సంపద, శ్రేయస్సు, ఆనందం కలిగించమని కోరుకుంటారు. పిల్లలు టపాసులు కాల్చి ఆనందిస్తారు, పెద్దలు బంధుమిత్రులను కలుసుకుని స్వీట్లు పంచుకుంటారు. ఇప్పటికే ఊరూరా, పట్టణాల్లో టపాసుల మోతలు మొదలై పండుగ వాతావరణం నెలకొంది. కాగా ఉత్తర భారతదేశంలో ఈ పండుగను రాముడి అయోధ్య తిరుగుముఖం సందర్భంగా.. దక్షిణ భారతదేశంలో కృష్ణుడు నరకాసురుడిని సంహరించిన రోజుగా వేడుకలు నిర్వహిస్తారు. అలానే పశ్చిమ భారతదేశంలో లక్ష్మి పూజ, వ్యాపార సంవత్సరారంభంగా జరుపుకుంటారు. దీపావళి బోనస్ తో వాళ్లకు పండుగే!" దీపావళి రోజున చేయాల్సిన పనులు.. కాగా దీపావళి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం అత్యంత శ్రేయస్కరం. ఈ రోజున ఇంటిని పూర్తిగా శుభ్రం చేసి, చీకటి లేకుండా దీపాలతో వెలిగించాలి. దీపాల కాంతి అధర్మం, అజ్ఞానం, దారిద్ర్యం తొలగించడాన్ని సూచిస్తుంది. సాయంత్రం సమయంలో లక్ష్మీదేవి ఇంట్లోకి ప్రవేశిస్తుందని నమ్ముతారు. పండుగ రోజున సాత్విక ఆహారం తీసుకోవడం ఉత్తమం. పాలు, పాయసం, ఫలాలు వంటి పదార్థాలతో దేవిని పూజించాలి. అంతే కాకుండా పూజ సమయంలో ప్రశాంతంగా, సంతోషంగా, భక్తితో ఉండాలి. అలాగే ఆరోజున దానం చేయడం, పేదవారికి సహాయం చేయడం కూడా అత్యంత పుణ్యకార్యం అని శాస్త్రాలు చెబుతున్నాయి. దీపావళి రోజున చేయకూడని పనులు.. దీపావళి రోజున కొన్ని పనులు చేయడం అపశకునంగా భావిస్తారు. అవేంటంటే.. ముఖ్యంగా ఇంట్లో చీకటి ఉండకూడదు. చీకటి ఉంటే ఇంట్లో సౌభాగ్యం తగ్గుతుందని విశ్వసిస్తారు. నలుపు రంగు దుస్తులు ధరించకూడదు. గులాబీ, పసుపు, ఎరుపు వంటి ప్రకాశవంతమైన రంగులు ధరించడం శుభప్రదం. ఆరోజున డబ్బు అప్పుగా ఇవ్వడం లేదా తీసుకోవడం మంచిది కాదు. అది ఆర్థిక సమస్యలకు దారితీస్తుందని పండితులు చెబుతున్నారు. పండుగ రోజు ఇంటిని ఊడ్చడం, బూజు దులపడం చేయరాదు. దీనివల్ల లక్ష్మీదేవి ఇంటినుంచి వెళ్లిపోతారని విశ్వాసం ఉంది. ఈ పనులను పండుగకు ముందు రోజే పూర్తిచేయడం మంచిది. దీపావళి రోజున మాంసాహారం తినకూడదు, ఇది దేవతలకు అసంతృప్తి కలిగిస్తుంది. అలాగే తులసి ఆకులు తీయడం, తాకడం కూడా మానుకోవాలి. ఈ రోజున తులసి దేవి విశ్రాంతి తీసుకుంటారని నమ్ముతారు. ఖనీలివతీవట ఃఎ ఔవలీబి ాబిజీఎ టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు.. ఇక దీపావళి అంటే టపాసులు, కానీ వాటిని కాల్చేటప్పుడు భద్రతా నియమాలు పాటించడం చాలా ముఖ్యం. పిల్లలు పెద్దల పర్యవేక్షణలో ఉండాలి. కాటన్ దుస్తులు ధరించడం సురక్షితం. నీరు లేదా ఇసుక బకెట్ దగ్గర ఉంచుకోవాలి. టపాసులు కాలుస్తున్నప్పుడు చెత్త దగ్గర లేదా పెట్రోల్ వంటి పదార్థాల వద్ద ఉండకుండా చూసుకోవాలి.

# వాస్తు ప్రకారం ఇలా చేస్తే దీపావళి రోజు నుంచి సంపద వస్తుంది

వాస్తు అనేది మన భారతీయ పురాతన శాస్త్రం. ప్రపంచంలోని అన్ని దేశాలు నిర్మాణాలు చేసే సమయంలో వారికి అందుబాటులో ఉండే వాస్తు శాస్త్రాన్ని వాడతారు కానీ మన వాస్తు అతి ప్రాచీనమైంది. రుషులు మనకు దాన్ని అందించారు. కాబట్టి ఆ ప్రకారం నిర్మాణాలు చేసుకోవాలి. ఈ?ల 20వ తేదీన దీపావళి ఉంది. ఆ రోజు కొన్ని పనులను వాస్తు ప్రకారం చేస్తే సంపద రెట్టింపు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. లక్ష్మీ కటాక్షం కలుగుతుంది, కుటుంబంలో శాంతి, సంతోషం నెలకొనాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు. అవేంటో తెలుసుకుందాం. ఇంటిని అలంకరించుకోవాలి దీపావళి పర్వదినం రోజు లక్ష్మీదేవి అనుగ్రహం పొందడానికి చాలామంది పూజలు చేస్తుంటారు. అయితే వాస్తు నిపుణుల అభిప్రాయం ప్రకారం ఆరోజు లక్ష్మీదేవి అనుగ్రహం మనకు కలగాలంటే కొన్ని చిట్కాలు పాటించాలని చెప్పారు. ఇంటిని ఊడ్చి, కడిగి శుభ్రంగా ఉంచుకోవాలి. ఎక్కడా చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలి. రంగురంగుల పూలతో అలంకరించుకోవాలి. ఆరోజు ఇంటిముందు దీపాలు పెట్టాలి. ఇలా చేయడంవల్ల తల్లి లక్ష్మి అనుగ్రహం కలిగి సంపద వస్తుంది. ఈశాన్యంలో దీపం వెలిగిస్తే చాలా మంచిది ఈశాన్యంలో దీపం వెలిగించాలి. ఆర్థికంగా కలిసిరావడానికి ఇది తోడ్పడుతుంది. వ్యాపారం కూడా బాగా కలిసివస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. ఇంటి ప్రధాన ద్వారాన్ని శుభ్రం చేయాలి. ఇంటిని దీపాలతో అలంకరించడంవల్ల దీపావళి వెలుగులతో కళకళలాడుతుంది. అయితే చాలామంది ఒక దీపం వెలిగించి ఊరుకుంటారు. అలా చేయకూడదు. సాధ్యమైనంత వరకు, శక్తి మేరకు దీపాలు వెలిగించుకుంటే మంచిది. కనీసం రెండైనా వెలిగించాలి. ఈశాన్యంగా దీపం పెట్టడంవల్ల బాగా కలిసివస్తుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఆరోజు లక్ష్మీదేవి చిత్రపటాను, బంగారం, వెండి నాణాలను (లక్ష్మీదేవి) కొని ఉంచుకుంటే అదృష్టం కలుగుతుంది.






# క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంటున్న అదితి..



: తెలుగు హీరోయిన్ అదితి రావు హైదరి తాజాగా ఇఒఒఇ బ్యూటీ అవార్డ్స్ -2025 ఈవెంట్ లో బేబీ డాల్ లా మెరిసింది. తాజాగా ముంబై జూహులోని జె డబ్ల్యూ మారియట్ ూాఃవజీబీబిఎ ఖతీవబవనిబిబ ఇఒఒఇ బ్యూటీ అవార్డ్స్ తన 19వ ఎడిషన్ నిర్వహించింది. ఇక ఇఒఒఇ బ్యూటీ ప్రేన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ అందుకుంది.. అయితే ఈ అవార్డ్స్ వేడుకలో అదితి రావు హైదరి తన లుక్ తో అందరినీ ఆశ్చర్యపరచింది. బేబీ డాల్ లాంటి డ్రెస్సులో అద్భుతంగా కనిపించింది. గ్లామర్ అందాలు హైలైట్ అయ్యేలా టాప్ తో పాటు ఓ బెలూన్ లాంటి స్కర్ట్ తో స్టైల్ చేసింది. ఈ డ్రెస్ లో అదితీ రావు హైదరి అచ్చం బేబి డాల్ లాగే కనిపిస్తోంది. ఈ డ్రెస్ కి తగ్గట్టుగానే తన హెయిర్ కట్ కూడా మార్చుకుంది. డ్రెస్ కు తగ్గట్టుగా హెయిర్ కట్ చేయించుకొని తన కళ్ళతో హైలెట్ చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలను అదితి రావు హైదరి తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసుకోగా..ఈ ఫోటోలు చూసిన చాలా మంది జనాలు ఇదేంటి అదితి రావు హైదరి లుక్ ని ఇలా చేంజ్ చేసేసింది అని షాక్ అవుతున్నారు. ఈ బేబీ డాల్ లుక్ లో అచ్చం బొమ్మలాగే మెరిసిపోతున్నారు అంటూ కామెంట్లు పెడుతున్నారు.. అయితే అదితి రావు హైదరీని ఇంతకుముందు ఎప్పుడు ఇలాంటి లుక్ లో చూడలేదు. సడన్గా ఈ ఈవెంట్లో ఫ్యాషన్ ఫార్వర్డ్ దుస్తులలో చూసేసరికి అభిమానులు షాక్ అయిపోతున్నారు. ప్రస్తుతం అదితి రావు హైదరీకి సంబంధించిన ఈ ఫొటోస్ నెట్టింట వైరల్ గా మారాయి. ఈ హీరోయిన్ పర్సనల్ ప్రొఫెషనల్ లైఫ్ కి వస్తే..సత్య దీప్ మిశ్రాని 2002లో పెళ్లాడిన అదితి రావు హైదరి.. పెళ్లైన 10 ఏళ్లకు అంటే 2012లో భర్తకు విడాకులు ఇచ్చేసి మోడలింగ్ రంగంలో రాణించింది.ఆ తర్వాత బాలీవుడ్ లో సినిమాలు, వెబ్ సిరీస్ లలో రాణించి సౌత్ లో కూడా కొన్ని సినిమాలు చేసింది. అలా సౌత్ లో వర్క్ చేస్తున్న సమయంలో మహాసముద్రం సినిమా షూటింగ్ లో నటుడు సిద్ధార్థ్ తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి గత ఏడాది రహస్యంగా పెళ్లి చేసుకున్నారు. ఇక పెళ్లి అయిన కొద్ది రోజులకు సిద్ధార్థ్ అదితి రావు హైదరీ లు తమ పెళ్లి విషయాన్నీ బయట పెట్టారు. అలా ప్రస్తుతం పర్సనల్ లైఫ్ తో పాటు ప్రొఫెషనల్ లైఫ్ లో కూడా దూసుకుపోతుంది అదితి రావు హైదరీ..

# బాహుబలి రీ రిలీజ్.. బుకింగ్స్ పరిస్థితి ఎలా ఉందంటే?





ఒక సినిమా బ్రాండ్ వాల్యూ ఏంటో తెలియాలంటే, అది రీ రిలీజ్‌లో ఎంత సందడి చేస్తుందో చూస్తే చాలు. 'బాహుబలి' విషయంలో ఇప్పుడు సరిగ్గా అదే జరుగుతోంది. 'బాహుబలి: ది ఎపిక్'గా సరికొత్త రూపంలో అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం, విడుదలకి రెండు వారాల ముందే ఓవర్సీస్‌లో, ముఖ్యంగా యూఎస్‌ఏలో అడ్వాన్స్ బుకింగ్స్‌తో రికార్డుల వేట మొదలుపెట్టింది. చూస్తుంటే, పదేళ్లయినా 'బాహుబలి' క్రేజ్ చెక్కు చెదరలేదని స్పష్టమవుతోంది. యూఎస్‌ఏలో ప్రభాస్‌కు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆయన పాత సినిమాలు రీ రిలీజ్ అయినా మంచి వసూళ్లే వస్తాయి. అయితే, 'బాహుబలి: ది ఎపిక్' మాత్రం ఆ లెక్కలన్నింటినీ తిరగరాస్తోంది. ప్రీ సేల్స్‌లోనే ఈ చిత్రం ఏకంగా 61,000 డాలర్ల (సుమారు రూ.50 లక్షలకు పైగా) మార్క్‌ను దాటేసింది. ప్రభాస్ ఇతర రీ రిలీజ్ చిత్రాలైన 'బిల్లా' (వి13,581), 'సలార్' (వి7,904) ఫుల్ రన్ కలెక్షన్లను కేవలం అడ్వాన్స్ బుకింగ్స్‌తోనే అవలీలగా దాటేసింది. ఇది 'బాహుబలి' బ్రాండ్‌కు, రాజమౌళి మేకింగ్‌కు ఉన్న పవర్‌ను చూపిస్తోంది. అయితే, ఈ రీ రిలీజ్‌పై ఇంత బజ్ క్రియేట్ అవ్వడానికి కేవలం పాత క్రేజ్ మాత్రమే కారణం కాదు. మేకర్స్ అనుసరిస్తున్న వ్యూహం కూడా దీనికి ఒక ముఖ్య కారణం. ఇది కేవలం పాత సినిమాలను మళ్లీ వేయడం కాదు. రెండు భాగాలను కలిపి, కొన్ని కొత్త సన్నివేశాలను జోడించి, 3 గంటల 44 నిమిషాల నిడివితో ఒక సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌గా అందిస్తున్నారు. ఈ 'కొత్త కంటెంట్' అనే అంశమే ప్రేక్షకులలో క్యూరియాసిటీని పెంచుతోంది. విజువల్స్ కూడా కొత్తగా కనిపించేలా అప్గ్రేడ్ చేశారని తెలుస్తోంది. ఇండియాలో కూడా బుక్ మై షో లాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఈ సినిమాపై కనిపిస్తున్న ఆసక్తి కొత్త సినిమాల రేంజ్‌లో ఉంది. ఇది కచ్చితంగా మంచి ఓపెనింగ్స్‌కు దారి తీస్తుంది. అయితే, ఇక్కడే అసలు సవాల్ మొదలవుతుంది. దాదాపు నాలుగు గంటల నిడివి ఉన్న సినిమాను, ఇప్పటికే చాలాసార్లు చూసిన ఆడియన్స్ మళ్లీ థియేటర్‌లో పూర్తిస్థాయిలో ఆదరిస్తారా అనేది చూడాలి. ఈ రీ రిలీజ్ విజయం కేవలం ఓపెనింగ్స్‌పై మాత్రమే కాకుండా, లాంగ్ రన్‌పై ఆధారపడి ఉంటుంది. ఆ కొత్తగా యాడ్ చేసిన సీన్స్ ప్రేక్షకుడికి ఎంతవరకు ఫ్రెష్ ఫీలింగ్‌ను ఇస్తాయనేదే కీలకం. ఒకవేళ ఆ కొత్తదనం ప్రేక్షకులను మెప్పిస్తే, రీ రిలీజ్‌లలో కూడా బాహుబలి సరికొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేయడం ఖాయం. యూఎస్‌ఏ ప్రీ సేల్స్ చూస్తుంటే 'బాహుబలి: ది ఎపిక్'కు పాజిటివ్ వైబ్స్ కనిపిస్తున్నాయి. ఇక ఆ లెక్క ఎంతవరకు వెళుతుందో చూడాలి.

# కాంతార 1100 కోట్ల లెక్క.. మరో గోల్డెన్ ఛాన్స్ కూడా..

'కాంతార చాప్టర్ 1'.. ఇప్పుడు బాక్సాఫీస్‌కు ఇదే కింగ్ లాంటి సినిమా. సైలెంట్‌గా వచ్చి, సౌండ్ సిస్టమ్‌లు బద్దలయ్యేలా సౌండ్ చేస్తోంది. ఈ సినిమా క్రియేట్ చేస్తున్న వైబ్స్ మామూలుగా లేవు. మేకర్స్ లేటెస్ట్ గా రిలీజ్ చేసిన పోస్టర్‌తో కలెక్షన్ల లెక్కపై ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ దైవిక గాథ ఇప్పటివరకు వరల్డ్‌వైడ్‌గా 717.50 కోట్లకు పైగా గ్రాస్‌ను కొల్లగొట్టి, చూస్తుంటే ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. ఇది జస్ట్ ట్రైలర్ మాత్రమే అనిపిస్తోంది. ఈ సినిమా మన తెలుగు రాష్ట్రాల్లో ఆడిన ఆట చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. కేవలం రెండు వారాల్లోనే, ఇక్కడ 105 కోట్లకు పైగా గ్రాస్‌ను లాగేసింది. ఒక కన్నడ సినిమా, అదీ ఒక ప్రీక్వెల్, మన బాక్సాఫీస్‌ను ఈ రేంజ్‌లో షేక్ చేయడం చూస్తే, కంటెంట్ కరెక్ట్‌గా కనెక్ట్ అయితే ఆడియన్స్ ఎలా బ్రహ్మరథం పడతారో మరోసారి ప్రూవ్ అయింది. ఐఉఈ తరువాత పాన్ ఇండియా లెవెల్లో బిగ్గెస్ట్ ఇంపాక్ట్ చూపిన కన్నడ సినిమాగా కాంతార వండర్ క్రియేట్ చేస్తోంది. ఇప్పుడు ఈ సినిమాకు మరో గోల్డెన్ ఛాన్స్ దొరికింది. రాబోయేది దీపావళి వీకెండ్. ఈ పండగ హాలిడేస్‌లో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు క్యూ కడతారు. దీనికి తోడు, ప్రస్తుతం పాన్ ఇండియా లెవెల్‌లో 'కాంతార'కు పోటీ ఇచ్చే సినిమా ఒక్కటి కూడా లేదు. ఈ సోలో రన్ సినిమా కలెక్షన్ల సునామీని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లడం ఖాయం. ఇప్పుడు అసలు లెక్కలోకి వద్దాం. 2022లో వచ్చిన మొదటి 'కాంతార' అప్పట్లో ఒక గేమ్ చేంజర్. ఆ సినిమా వరల్డ్‌వైడ్‌గా 400 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. ఇప్పుడు వచ్చిన ప్రీక్వెల్ ఆల్రెడీ 717 కోట్లను దాటేసింది. ఈ రెండింటినీ కలిపితే, 'కాంతార' అనే బ్రాండ్ బాక్సాఫీస్ దగ్గర 1100 కోట్ల మార్క్‌ను ఈజీగా క్రాస్ చేసేసిందన్నమాట. ఒక ప్రాంతీయ కథ, నేటివిటీని నమ్ముకుని తీసిన ఒక ఫ్రాంచైజీ ఈ రేంజ్ విజయం సాధించడం మామూలు విషయం కాదు. రిషబ్ శెట్టి విజన్, హోంబలే ఫిల్మ్స్ ప్యాషన్ కలిసి ఒక సినిమాటిక్ వండర్‌ను క్రియేట్ చేశాయి. 'కాంతార' ఇప్పుడు కేవలం ఒక సినిమా కాదు, ఒక ఎమోషన్, ఒక బ్రాండ్. ఈ దీపావళి వీకెండ్ అడ్వాంటేజ్‌తో 'కాంతార చాప్టర్ 1' కలెక్షన్ల ప్రభంజనం ఇప్పట్లో ఆగేలా లేదు. ఫైనల్ రన్‌లో ఈ సినిమా ఇంకెన్ని కొత్త రికార్డులను క్రియేట్ చేస్తుందో, ఎక్కడ ఆగుతుందో అని ట్రేడ్ పండితులు సైతం అంచనా వేయలేకపోతున్నారు.



# టార్గెట్ ఫిక్స్ చేసిన హరీష్ శంకర్

రీసెంట్ గా వచ్చిన ఓజి సినిమాతో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భారీ సక్సెస్ ను అందుకున్నారు. ఈ మూవీతో పవన్ ఫ్యాన్స్ ఆకలి కూడా తీరింది. వారెంతో కాలంగా వెయిట్ చేస్తున్నది ఓజి లాంటి సినిమా కోసమే. ఓ వైపు రాజకీయాల్లో ఉంటూ, మరోవైపు సినిమాలు చేయడం మొదలు పెట్టినప్పటి నుంచి పవన్ ఎక్కువగా రీమేక్ సినిమాలే చేయడం వల్ల ఇలాంటి సినిమాలకు ఛాన్స్ లేకుండా పోయింది. ఓజితో బ్లాక్ బస్టర్ కొట్టిన పవన్ అందుకే సుజిత్ దర్శకత్వంలో పవన్ ఓ కమర్షియల్ సినిమా చేస్తున్నారని తెలిసినప్పటి నుంచి ఫ్యాన్స్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మొత్తానికి ఓజితో పవన్ బ్లాక్ బస్టర్ ను అందుకున్నారు. ఇక ఇప్పుడు అందరి చూపు ఉస్తాద్ భగత్‌సింగ్ పైకి మళ్లింది. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై కూడా మంచి అంచనాలే ఉన్నాయి. గబ్బర్ సింగ్ హిట్ తర్వాత మరోసారి హరీష్‌తో.. ఉస్తాద్ భగత్ సింగ్ కూడా కమర్షియల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతుంది. పైగా పవన్ కళ్యాణ్- హరీష్ శంకర్‌ది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. వీరిద్దరి కలయికలో గతంలో గబ్బర్ సింగ్ అనే సినిమా రాగా, ఆ మూవీ ఇండస్ట్రీ హిట్ గా నిలిచిన సంగతి తెలిసిందే. అందుకే వీరి కాంబోలో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్‌పై మంచి క్రేజ్ నెలకొంది. ఇదిలా ఉంటే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఇప్పుడో అప్డేట్ వినిపిస్తోంది. 75% షూటింగ్ పూర్తి ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ ఇప్పటికే 75% పూర్తైందని తెలుస్తోంది. ఆల్రెడీ పవన్ పోర్షన్ షూటింగ్ కంప్లీట్ కాగా, బ్యాలెన్స్ షూటింగ్ ను మిగిలిన ఆర్టిస్టులతో ఫినిష్ చేస్తున్నారు. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ మొత్తం షూటింగ్ ను నవంబర్ నాటికి పూర్తి చేయాలని హరీష్ టార్గెట్ గా పెట్టుకున్నారట. అందులో భాగంగానే ఇక షూటింగ్ ను పరుగులు పెట్టించాలని డిసైడయ్యారట హరీష్. మరో గబ్బర్ సింగ్ అవుతుందా? కాబట్టి అనుకున్న టైమ్ కు షూటింగ్ పూర్తి చేసేయొచ్చు. శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లు గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా, షూటింగ్ పూర్తయ్యాకే అన్నీ చూసుకుని మంచి రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేస్తామని ఆల్రెడీ నిర్మాతలు చెప్పిన సంగతి తెలిసిందే. గబ్బర్ సింగ్ తర్వాత పవన్- హరీష్ కాంబినేషన్ లో వస్తున్న మూవీ కావడంతో ఈ సినిమా మరో గబ్బర్ సింగ్ అవుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. మరి ఫ్యాన్స్ ఆశలు ఏ మేరకు ఫలిస్తాయో చూడాలి.



# జర్నలిస్టులు నిబద్ధత, చిత్తశుద్ధితో వృత్తికి వన్నె తేవాలి

**నేటి పరిస్థితులకు అనుగుణంగా వార్తాంశాలను కొత్తగా కొత్తగా తెలియజేయాలి**

**గ్రామీణ విలేకరులకు పునశ్చరణ తరగతులు ముగింపు సభలో విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలి : విప్ నకు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు వినతి.**

**నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టండి : సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్.**



అనంతపురము(విజయసారథి):జర్నలిస్టులు నిబద్ధత, చిత్తశుద్ధితో వృత్తికి వన్నె తేవాలని, తద్వారా జర్నలిస్టుకు విలువ ఉంటుందని, ప్రతి పౌరుడు పాత్రికేయుడవుతున్న నేటి ఆధునిక యుగంలో సామాజికాంశాలనుకొత్తగా,సమాజానికి ఉపయోగపడే విధంగా రాయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో సి ఆర్ మీడియాఅకాడమీఆధ్వర్యంలో ఈనెల 17, 18వ తేదీల్లో నిర్వహించిన "గ్రామీణ విలేకరులకు పునశ్చరణ తరగతులు" శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభకు కాలవ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. శిక్షణా తరగతుల నిర్వహణ కమిటీ ప్రతినిధులు కమలాక్షుడు, గురు రాఘవేంద్ర ప్రసాద్, కాజా హుస్సేన్, ఆవుల మనోహర్ రామాంజనేయులు, వీరన్న అలాగే ఆహ్వాన కమిటీ ప్రతినిధులు పురుషోత్తం కుమార్ పూలశెట్టి చలపతి బాల రంగారెడ్డి ఎండి రసూల్ చౌడప్ప ఎల్ షఫీ తదితరులు పాల్గొన్నారు. పాత్రికేయులకు వృత్తి ధర్మంలో విశ్వసనీయత ముఖ్యమని, అది ఒక్కరోజులో వచ్చేది కాదని, నిరంతరం శ్రమించడం వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టు నైపుణ్యంతో ఎదగాలని, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అందుకుబాగాదోహదపడతాయని అన్నారు. రాయదుర్గంలో జర్నలిస్టుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందదాయకమని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా కొత్త విషయాలను గ్రామీణ విలేకరులు నేర్చుకునే అవకాశం ఉందని, వృత్తిలో చాలా విషయాలు నేర్చుకునేందుకు శిక్షణ కార్యక్రమాలు తోడ్పడతాయని, కనుక శిక్షణలో నేర్చుకున్న అంశాలను వృత్తి ద్వారా మెరుగు పరచుకోవాలని సూచించారు. కొత్తగా సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న ఆలపాటి సురేష్ కుమార్.. జర్నలిస్టుల విలువలు, వార్త రచన, పాత్రికేయ విధానాలు, ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ప్రశంసించారు. నా రెండో కులం జర్నలిస్టు కులం. ఆ జర్నలిస్టుల కులానికి తన వంతు సహాయ సహకారాలుఅందిస్తానన్నారు. పాత్రికేయులకు అక్రిడిటేషన్ ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, ఆరోగ్య పథకం, విశ్రాంతి జర్నలిస్టులకు పెన్షన్ వంటి వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, సంబంధిత సమాచార శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వంద్వారాఅందించడానికి కృషి చేస్తానన్నారు. తాను గతంలో సమాచార శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అక్రిడిటేషన్ల విషయంలో చిన్న పత్రికలను కూడా ప్రోత్సహించే వాడినని గుర్తు చేశారు. పాత్రికేయుల సంక్షేమం కోసం మనవంతుసహాయసహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని కాలవశ్రీనివాసులుపేర్కొన్నారు. సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టుగా పనిచేసిన కాలవ శ్రీనివాసులు రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత కూడా పాత్రికేయులకు అండగా ఉన్నారన్నారు. సమాచారం శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కూడా తన సహాయ సహకారాలు అందించారన్నారు. నేటికీ మనలోఒకడిగాగర్వకారణమన్నారు. ఇక గ్రామీణ జర్నలిస్టులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని, అందుకోసం సి ఆర్ మీడియా అకాడమీ ద్వారా కార్యక్రమాలునిర్వహిస్తున్నామని, రాయదుర్గంలో నిర్వహించిన రెండు రోజుల పునశ్చరణ తరగతులు కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను విలేకరులు ఆచరణలో పెట్టాలని కోరారు. ప్రతి ఒక్క విలేకరి ఎథికల్ జర్నలిజన్ని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో గ్రామీణ విలేకరులకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలకు కృషి చేస్తున్న ఏపీ యు డబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ , ప్రధాన కార్యదర్శి అయ్యబ్ మిత్ర బృందాన్నీ రాయదుర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించి వారిని ఆత్మీయ సత్కారం చేశారు.అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు మాట్లాడుతూ, సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలోకాలవశ్రీనివాసులు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణం విషయంలో, అక్కడేషన్లో అంశాల్లో బాగా కృషి చేశారన్నారు. గతంలో పల్లె రఘునాథ రెడ్డి కూడామంత్రిగా పనిచేసి సహకరించారన్నారు. భవిష్యత్తులోకూడాజర్నలిస్టులకు గుర్తింపు ఇవ్వడంలో కాలవశ్రీనివాసులుముందుంటారని ఆకాంక్షించారు. జర్నలిస్టుల స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వంలో కొర్రీలు వేశారని, అయితే ఇప్పుడు రాయదుర్గంలో జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ల స్థలాల విషయంలో విప్, ఎమ్మెల్యేగా కాలవశ్రీనివాసులు కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల క్రెడిటేషన్ విషయంలో కోత పెట్టిందని, కనుక ఈ ప్రభుత్వంలో అర్హులకు న్యాయం చేయాలని, హెల్త్ స్కీమ్, ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు వంటి సంక్షేమం కార్యక్రమాల్లో అక్రిడిటేషన్ అవసరం ఉందనీ అన్నారు. విశ్రాంతి జర్నలిస్టులకు టెన్షన్స్ స్కీం విషయంలో అండగా ఉండాలని కోరారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడుకూడాసానుకూలంగా స్పందించారన్నారు. సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కూడా జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ద్వారా తోడ్పాటున అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే శిక్షణ కార్యక్రమాల కోసం వీలైనన్ని సెమినార్లు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు జి కొండప్ప ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు ఏచూరి శివ ఏపీ ఎన్జీవో అధ్యక్షులు రాయదుర్గం విభాగం కెంచె లక్ష్మీనారాయణ, జిల్లావ్యాప్తంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులుతదితరులు పాల్గొన్నారు.

# అనధికార మద్యం పై పటిష్ట నిఘా ఉంచాలి

**.గ్రామ,వార్డు లలో మత్తు మందుల అమ్మకాలను పసి గట్టండి**

**అధికారులకు కలెక్టర్ హరేందిర ప్రసాద్ ఆదేశం.**




విశాఖపట్నం(విజయసారథి):గ్రామ వార్డు సచివాలయ స్థాయిలో అనధికార మద్యం అమ్మకాలు జరగకుండా పటిష్టమైన నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్ అన్నారు. అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా అట్టడుగు స్థాయిలో పనిచేస్తున్న గ్రామ,వార్డు సచివాలయ కార్యదర్శులు వీఆర్వో, వీఆర్ఏలు, శానిటేషన్ సిబ్బంది ఎక్సైజ్ శాఖకు సహకరించి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. శనివారం కలెక్టరేట్లో ఎక్సైజ్, తాసిల్దార్లు ఎంపిడిఓలు, జోనల్ కమిషనర్లతో కలెక్టర్ అక్రమ మద్యం అమ్మకాల గుర్తింపు, నిరోధం పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పనిచేసే వీఆర్వోలు, వీఆర్ఏలు వార్డులలో ఎక్కడ అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయో పసిగట్టి సమాచారం ఇవ్వాలన్నారు. అనధికార మద్యం అమ్మకాలు నిరోధించడానికి క్రింది స్థాయిలో గ్రామ వార్డు కార్యదర్శుల సహకారం తీసుకోవాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ పరిధిలో ఎలాంటి మాదక ద్రవ్యాలు అమ్మకం జరిగినా పసి గట్టాలన్నారు. స్థానికంగా మద్యం తయారీ కానీ ,బయట ప్రాంతం నుండి తీసుకొచ్చి అమ్మడం గాని జరక్కుండా చర్యలు చేపట్టాలన్నారు. కల్తీ మద్యం వల్ల ప్రమాదాలు జరిగి చనిపోవడం జరుగ కుండా నిరంతర పర్యవేక్షణ ఉంచాలన్నారు. లేబుల్ లేని బాటిల్స్ అమ్మకాలు జరగకుండా చూడాలన్నారు .ప్రభుత్వం బ్రాండెడ్ మద్యం మాత్రమే సరఫరా చేస్తుందని తక్కువ రేటుకు వస్తున్నాయి కదా అని నాసి రకం మద్యం తాగవద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. అనుమతి లేని, లైసెన్సులు లేకుండా ,లైసెన్సులు రద్దు అయిన షాపులు, బార్ లలో, థాబాలలో మద్యపానం జరక్కుండా పటిష్ట నిఘా ఉంచాలన్నారు. ఇతర మాదక ద్రవ్యాలైన గంజాయి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గంజాయి చాక్లెట్లు అమ్మకాలు జరగకుండా చూడాలన్నారు. స్వయం శక్తి సంఘాల మహిళలకు అక్రమ మద్యం నిరోధంపై అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లలో పురుషులు నాసిరకం మద్యం తాగడానికి అలవాటు పడకుండా మహిళలు జాగ్రత్త వహించాలన్నారు. గ్రామాలకు ఉండే పాత భవనాలు, చీకటి ప్రదేశాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో,శ్మశాన వాటికల వద్ద మద్యపానం జరక్కుండా చర్యలు చేపట్టాలన్నారు.ఎక్సైజ్ సూపర్డెంట్ ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ బెల్ట్ షాపుల సమాచారం ఇవ్వాలని, ఎక్సైజ్ సిబ్బంది చర్యలు తీసుకోకపోతే నేరుగా తన దృష్టికి తీసుకు రావచ్చని అన్నారు. ప్రభుత్వం అక్రమ మద్యం గుర్తించటానికి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ తీసుకొచ్చిందని, లేబుల్ ను స్కాన్ చేస్తే అది ఏ మద్యం దుకాణం నుంచి అనేది గుర్తించడానికి వీలు ఉంటుందన్నారు. ప్రతి బాటిల్ ను స్కాన్ చేసిన తర్వాత మాత్రమే అమ్మాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా పరిషత్ సీఈవో నారాయణ మూర్తి ,జిఎస్ డబ్ల్యూఎస్ అధికారి ఉషారాణి,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్లు, జోనల్ కమిషనర్లు, తాసిల్దార్లు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వారసత్వ చిహ్నం మన దీపావళి

**దీపావళి రోజు లక్ష్మీపూజలకు ప్రత్యేకం**

**ప్రమిదలలో నూనెతో దీపాలు వెలగించడం శుభకరం**



తిరుమల,అక్టోబర్18: భారతీయ సాంస్కృతిక వారసత్వ చిహ్నం మన దీపావళి. దీనికి అనేక కథనాలు మనకు కనిపిస్తాయి. ప్రధానంగా నరకాసురుడిని వధించన రోజుగా... దీపావళిని యుగయుగాలుగా జరుపుకొంటున్న పండుగ దీపావళి. భారతీయ సనాతన ధర్మం దీపారాధనకు విశిష్ట స్థానం ఇచ్చింది.దీపావళి నాడు లక్ష్మి పూజ నిర్వహించాలని విష్ణు, మార్కండేయ పురాణాలు ప్రత్యేకంగా చెప్పాయి. క్షీరసాగర మథనంలో లక్ష్మీదేవి ఆవిర్భవించిన రోజును దీపావళిగా కూడా పేర్కొంటారు. దీపావళి నాటి సాయంత్రం ఇంటి ముంగిట కల్లాపు చల్లి ముగ్గులు పెట్టాలి. తులసికోట దగ్గర అలంకారాలు చేయాలి. అష్టయిశ్వైర్యాలు అనుగ్రహించే లక్ష్మీదేవితోపాటు గణపతిని కూడా అర్చించాలి. ప్రమిదల్లో దీపాలు వెలిగించాలి. షడ్రుచులతో కూడిన వంటకాలను నివేదించాలి. ధూప, దీప నివేదనలు పూర్తయిన తరువాత... ప్రమిదలను ఇంటి ముంగిట అలంకరించాలి. తులసికోట దగ్గర, ప్రతి గుమ్మానికి ఇరువైపులా దీపాలు పెట్టాలి. అలా దీపజ్యోతులతో ప్రకాశవంతమైన ఇంటికి మహాలక్ష్మి వచ్చి కొలువై ఉంటుందంటారు. దీపదర్శనం సకల పాపాలను పోగొడుతుంది. హృదయం అనే ప్రమిదలో భక్తి అనే తైలాన్ని నింపి, విశ్వాసం అనే వత్తిని ప్రేమ అనే అగ్నితో జ్వలింపజేసేదే దీపం. కళ్ళలో కనిపించే వెలుగు దాని కాంతి, జ్ఞానం అనే జ్యోతి. దీపకాంతులు విరజిమ్మే ఇంట్లో లక్ష్మీదేవి నివసిస్తుందనీ, నిత్యం ఉభయ సంధ్యల్లో దీపాలు వెలిగే ఇంట సిరిసంపదలు, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని శాస్త్రవచనం. దీపావళి వేడుకలు ప్రాచీన కాలం నుంచి జరుగుతున్నాయి. పురాణాల్లో, ఇతిహాసాల్లో దీని ప్రస్తావన ఉంది. శ్రీఆదిశంకరాచార్యులు షణ్మత స్థాపన చేసినప్పుడు... పంచాయతన పూజా విధానంలో స్కంధునికి ప్రతీకగా... దీపారాధన ఏర్పాటు చేశారు. ఏ శుభ కార్యాన్ని ప్రారంభించినా ముందుగా దీపారాధన చేయడం ఆచారం. దీపం అగ్నికి సంకేతం. సత్కార్యాన్ని అడ్డుకోవడానికి వచ్చిన దుష్టశక్తులను దహించేయాలన్నది దానిలోని అంతరార్థం. సృష్టి, స్థితి, లయలకు దీపంతో సంబంధం ఉంది. దీపంలో కనిపించే నీలం, తెలుపు, ఎరుపు రంగులు త్రిమూర్తులకు ప్రతీకలంటారు. అదే విధంగా, విద్య, శక్తి, ఐశ్వర్యాలను ప్రసాదించే సరస్వతి, దుర్గ, మహాలక్ష్మి ఆ దీపకాంతిలో కొలువై ఉంటారని పూర్వులు చెప్పారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల వారు తమతమ ఆనవాయితీల ప్రకారం ఈ పండుగను నిర్వహించుకుంటున్నారు. ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో అయిదు రోజుల పాటు... ధనత్రయోదశి (లక్ష్మి పూజ), నరకచతుర్దశి (నరక సంహారం), దీపావళి (నరకాసుర సంహారానికి ఆనందం ప్రకటించడం, పితృదేవతలను స్మరిస్తూ, భూలోకానికి వచ్చిన వారు తిరిగి ఊర్ధ్వలోకాలకు వెళ్ళే మార్గం సూచిస్తున్నట్టు దివిటీలు చూపించడం) ఆశ్వయుజ మాసం చివరిలో వస్తాయి. కార్తిక మాసం ప్రారంభం రోజును... అంటే 'బలి పాడ్యమి'గా పరిగణిస్తారు. ఆ రోజున గోవర్ధన పూజలు జరుగుతాయి. విదియనాడు సోదరి ఇంట సోదరుడు విందు (భగినీ హస్తభోజనం) ఆరగించి, దీవెనలు, కానుకలు ఇస్తాడు. ఇది రక్షాబంధన్‌ను పోలి ఉంటుంది. దక్షిణ భారతదేశంలో... నరక చతుర్దశి, దీపావళిగా... రెండు రోజుల పండుగగా దీన్ని నిర్వహిస్తారు. బెంగాల్ ప్రాంతంలో కాళీ పూజలు, తమిళనాడులో ప్రత్యేకంగా పితృ పూజలు చేస్తారు. దీపావళి ముందురోజే ఇంట్లో అందరూ తైలంతో అభ్యంగన స్నానం చెయ్యాలి. తైలంలో లక్ష్మి, జలంలో గంగ సూక్ష్మరూపంలో ఉంటారని శాస్త్రాలు చెప్పాయి. అలాగే దీపావళి రోజున కూడా సూర్యోదయానికి ముందే తలస్నానం చేయాలి. ఆ రెండు రోజులూ ఉదయాన్నే ఇష్ట దైవాలను పూజించాలి. దీపాలను వెలిగించి, పూజామందిరం దగ్గర, ఇంటి ముందు, తులసికోట దగ్గర ఉంచాలి. ఇకపోతే దీపావళికి కొత్తగా వ్యాపారాల లెక్కలను ప్రారంభించడం కూడా ఆనవాయితీ. అందుకే పూజలు చేసిన మరుసటి రోజు వ్యాపారులు తమ వ్యాపారలకు సెలవు ఇస్తారు.

# శ్రీవారి దర్శనం పేరుతో భక్తులకు టోకరా

**4లక్షలు వసూలు చేసి దుండగుడి పరార్**

**మోసగాడి కోసం పోలీసుల ఆరా**

తిరుమల,అక్టోబర్18: తిరుమల శ్రీవారి దర్శనం పేరుతో ఓ దళారీ భక్తులను మోసగించి పరారయ్యాడు. శ్రీవారి సేవా టికెట్లు ఇప్పిస్తానని తెలంగాణ భక్తుల నుంచి రూ.4 లక్షలు వసూలు చేశాడు. డబ్బులు ఆన్‌లైన్ ద్వారా వేసుకున్న అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో ఓ భక్తుడు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఆ శ్రీనివాసుడిని కనులారా వీక్షించి పునీతులవుతుంటారు భక్తులు. ఏడాదిలో ఒక్కసారన్నా తిరుమలకు రావాలని తపించిపోతుంటారు. అయితే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల కొందరు మోసపూరితంగా వ్యవహరిస్తుంటారు. శ్రీవారి దర్శనం టికెట్లు ఇస్తామని.. దగ్గరుండి శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తామంటూ భక్తులను నమ్మబలుకు తారు. వీరి మాయమాటలు నమ్మిన కొందరు భక్తులు త్వరగా శ్రీవారి దర్శనం అవుతుందని భావించి వారికి డబ్బులు ఇస్తుంటారు. తీరా తిరుమలకు వెళ్లాక సదరు వ్యక్తి మోహం చాటేయడంతో తాము మోసపోయి నట్లు గుర్తించి లబోదిబోమంటుంటారు. ఇప్పుడు తాజాగా ఇలాంటి ఘటనే తిరుమలలో చోటు చేసుకుంది. శ్రీవారి సేవా టికెట్ల పేరుతో మోసానికి పాల్పడ్డాడు దళారి. శ్రీవారి సేవా టిక్కెట్లు ఏర్పాటు చేస్తామని ఓ దళారీ భక్తులను మోసం చేశాడు. ఏకంగా హోంమంత్రి, టీటీడీ ఉద్యోగుల పేరు చెప్పి భక్తులను బురిడీ కొట్టించాడు దళారి అశోక్. ఇతడి మాటలు నమ్మిన భక్తులు బాగానే సమర్పించారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా భక్తుల నుంచి దాదాపు 4 లక్షల 10వేల రూపాయలు వరకు వసూలు చేశాడు దళారీ. అయితే డబ్బులు తీసుకున్న వెంటనే ఫోన్ ఆఫ్ చేసి దళారీ పరారయ్యాడు. అయితే దళారీ చేతిలో మోసపోయమని గ్రహించిన తెలంగాణకు చెందిన బజ్రంగ్ అమన్ గోయల్.. విజిలెన్స్ వింగ్‌ను ఆశ్రయించాడు. దళారీ మోసం గురించి ఈ మెయిల్ ద్వారా టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు భక్తుడు. విజిలెన్స్ వింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి దళారీల పట్ల శ్రీవారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు.

# దీపావళి అంటేనే దీపాలు వెలగించడం

**లక్ష్మీపూజలతో పాటు ..ఇంట్లో దీపాల వెలుగు**

విజయవాడ,అక్టోబర్18: దీపావళికి ఇంట్లో దీపాలు వెలిగించడం, లక్ష్మీదేవికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఊరంతా దీపాలు వెలగించే సమయమిది. ఇళ్లల్లో అయితే ఇక చెప్పనక్కరలేదు. అయితే దీపాలు ఎక్కడెక్కడ వెలగిస్తే మంచిదో కూడా తెలుసుకోవాలి. దీపావళి అక్టోబర్ 20న సోమవారం జరుపుకుంటున్నారు. దీపావళి రోజున లక్ష్మి దేవిని పూజించడంతో పాటు, లక్ష్మి పూజలు చేయించడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే ఇంట్లో దీపాలు వెలిగించడం కూడా చాలా పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ఈ రోజున దీపాలు వెలిగించడం వల్ల ఇంటి నుండి ప్రతికూల శక్తి తొలగిపోయి సానుకూల శక్తి వస్తుందని నమ్ముతారు. కాబట్టి, దీపావళి రోజున ఇంట్లో ఆయా ప్రదేశాలలో దీపాలు వెలిగించడం శుభప్రదం. దీపావళి నాడు ఇంటి ప్రాంగణంలో దీపం వెలిగించాలి. ఇది ఇంటి నుండి ప్రతికూల శక్తిని దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుందని, జీవితంలో ఆనందాన్ని తెస్తుందని నమ్ముతారు. దీపావళి నాడు ఇంటి ప్రధాన ద్వారం వద్ద దీపం వెలిగించడం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం, అలా చేయడం వల్ల ఇంట్లో సంపద, శ్రేయస్సు పెరుగుతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది. దీపావళి రోజున వంటగదిలో దీపం వెలిగించడం చాలా శుభప్రదంగా భావిస్తారు. వంటగదిలో దీపం వెలిగించడం ద్వారా, మీరు అన్నపూర్ణేశ్వరి ఆశీస్సులను పొందవచ్చు. దీపావళి నాడు, తులసి మొక్క దగ్గర దీపం వెలిగించాలి. తులసి మొక్క దగ్గర దీపం వెలిగించడం ద్వారా లక్ష్మీదేవి ఆశీస్సులను పొందవచ్చు. ఇది జీవితంలో ఆనందం, శాంతిని ఇస్తుందని నమ్ముతారు. తులసికోట వద్ద కార్తీక మాసంలో కూడా దీపాలు వెలిగిస్తారు. కొందరు దీపావళి నుంచి కార్తీకమాసం వరకు వెలిగిస్తూనే ఉంటారు.

# సుహృద్భావ వాతావరణంలో చర్చలు

**పిఆర్సీపై త్రిసభ్య కమిటీ వేయండి**

**మంత్రులతో చర్చల్లో ప్రతిపాదన**

**గతంలో ఉన్న ఎరియర్స్ చెల్లింపునకు డిమాండ్**

**ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ**

అమరావతి,అక్టోబర్ 18: ప్రభుత్వంతో మంచి వాతావరణంలో చర్చలు జరిగాయని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ అన్నారు. గతంలో ఉన్న ఎరియర్స్ ఇవ్వాలని కోరామన్నారు. 2018, 2019కి సంబంధించిన డీఏలను చెల్లించాలని కోరినట్లు చెప్పారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తితో పీఆర్సీపై త్రిసభ్య కమిటీ వేయాలని సూచించామన్నారు. శనివారం ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉపసంఘం భేటీ ముగిసింది. ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వానికి తమ సమస్యలు విన్నవించారు. ఉద్యోగ సంఘాల అభిప్రాయాలను మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై చర్చించామని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ తెలిపారు. రెండు డీఏలు విడుదల చేయాలని కోరామని..ఉద్యోగులు, పోలీసులకు దీపావళి కానుక ఇస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటన చేస్తారని భావిస్తున్నట్టు సూర్యనారాయణ చెప్పారు. పెండింగ్ ఉన్న నాలుగు డీఏలను చెల్లించాలని కోరామని ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యా సాగర్ తెలిపారు. పీఆర్సీ కమిటీ చైర్మన్‌ను నియమించాలని కోరామని చెప్పారు. హెల్త్ కార్డులను సిస్టమైజ్ చేయాలని, మరి కొందరికి 62 సంవత్సరాల పదవీ విరమణ కొనసాగించాలని కోరామని తెలిపారు. 7 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. పోలీసు సిబ్బంది సరెండర్ లీవ్‌లు, పింఛనర్ల సమస్యలు పరిష్కరించాలని, కారుణ్య నియామకాలు పూర్తి చేయాలని కోరినట్లు చెప్పారు. 15 నెలల నుంచి తాము పడుతున్న ఇబ్బందులను దీపావళి సందర్భంగా తీర్చాలని కోరామన్నారు.

